జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 61 | హైదరాబాద్, డిసెంబరు 22 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## వ్యవసాయం.. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో..

# పెట్టుబడులు పెంచండి..

## కంపెనీల సీఈవోలకు ప్రధాని మోడీ సూచన!



ఢిల్లీ: వచ్చే ఏడాది బడ్జెట్ సిద్ధం చేయడానికి అవసరమైన ఇన్‌పుట్‌ల కోసం బ్యాంకింగ్ నుంచి టెలికాం, ఎలక్ట్రానిక్స్, హెల్త్, హాస్పిటాలిటీ అలాగే ఇతర రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లతో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమయ్యారు. గత వారం, ఆయన ప్రముఖ ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ క్యాపిటల్ ప్లేయర్‌లను కలుసుకున్నారు. భారతదేశంలోకి పెట్టుబడులను తీసుకురావడానికి సూచనలను కోరారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2022న బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.ప్రతి రంగంలోనూ మన పరిశ్రమలు ప్రపంచంలోని టాప్ 5లో ఉండాలని దేశం కోరుకుంటోందని.. ఇందుకోసం మనం సమిష్టిగా కృషి చేయాలని ప్రధాని ఈ సందర్భంగా వారికీ చెప్పారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో కార్పొరేట్ రంగం ఎక్కువ పెట్టుబడులు పెట్టాలని, సహజ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని ఆయన అన్నారు. దేశ ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చే ఇలాంటి చర్యలన్నీ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. సమ్మతి భారాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం (మిగతా 2లో..)

## ఎదుటి మనిషిని ప్రేమించడమే..

# మానవజాతి అభిమతం కావాలి

## క్రిస్మస్ వేడుకల్లో సీఎం కేసీఆర్



హైదరాబాద్: ప్రతి మతం తోటి వారిని ప్రేమించాలని మాత్రమే చెబుతుందని, ఏ మతం ఇతరులపై దాడి చేయాలని చెప్పదని తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు అన్నారు. మతం ఉన్మాద స్థితికి చేరితేనే ప్రమాదం అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎదుటి మనిషిని ప్రేమించే తత్వం అలవరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు సీఎం. తెలంగాణలో అన్ని పండగలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు సీఎం కేసీఆర్. దసరా, రంజాన్, క్రిస్మస్ ఇలా అన్ని మతాలకు చెందిన పండగలకు ప్రాధాన్యత ఇస్తున్నామని గుర్తు చేశారు. భారతదేశంలో నెల రోజులు గడువక ముందే ఓ పండగ వస్తుందని, ఇండియా భిన్న మతాలు, భిన్న జాతులు ఉన్న బ్యూటిఫుల్ కంట్రీ అని వ్యాఖ్యానించారు కేసీఆర్. ఎదుటి మనిషిని ప్రేమించడమే మానవ జాతి అభిమతం కావాలన్నారు. మానవ మనుగడ ఎన్నో లక్షల సంవత్సరాల క్రితం ఈ భోగోళం మీద ప్రారంభమైంది. మానవ జీవితం అతి ఉజ్వలంగా ముందుకు సాగడానికి ఏ తరంలో చేపట్టాల్సిన పనులను ఆ తరంలో చేపట్టాలని సీఎం కేసీఆర్ తెలిపారు. శాస్త్రవేత్తలు ఎన్నో అమూల్యమైన విషయాలను ఈ సమాజానికి సమకూర్చారు. ఈ రోజు మనం నివసిస్తున్న నాగరిక సమాజానికి చేరుకోవడానికి ఎంతో మంది మహానుభావులు త్యాగాలు చేశారని కేసీఆర్ గుర్తు చేశారు. స్థూలంగా మనిషిగా ఉన్న ప్రతి మనిషి ఎదుటి మనిషిని ప్రేమించడమే అతి గొప్ప లక్షణం. ఏ మతంలో కూడా తప్పు చేయమని చెప్పలేదు. అందరూ శాంతిగా బతకాలని కేసీఆర్ పిలుపు నిచ్చారు. తప్పులు చేయమని ఏ మతబోధకులు చెప్పలేదు. ఏ మతంలో కూడా తప్పులేదు.మతం ఉన్మాదస్థితికి వెళ్లినప్పుడే తప్పు జరుగుతోంది అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

## ఆ నాలుగు మండలాలకు దళితబంధు నిధులు విడుదల

హైదరాబాద్ : తెలంగాణలోని దళితులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విషయం విదితమే. దళితబంధు పథకం అమలులో భాగంగా ముందుగానే ప్రకటించినట్లు సీఎం కేసీఆర్ ఆదేశాలమేరకు నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలకు ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేసింది. నిధులను ఆయా జిల్లా కలెక్టర్ల ఖాతాల్లో జమ చేసింది. నాలుగు మండలాలకు కలిపి మొత్తం రూ. 250 కోట్లు జమ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విడుదలైన నిధుల వివరాలు..

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలానికి రూ. 50 కోట్లు.

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలానికి రూ.100 కోట్లు.

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలోని చారగొండ మండలానికి రూ. 50 కోట్లు.

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాం సాగర్ మండలానికి రూ. 50 కోట్లు.

## కేసీఆర్‌పై యుద్ధం చేయండి: అమిత్‌షా



ఢిల్లీ: తెలంగాణ సీఎం కేసీఆర్‌పై యుద్ధం చేయాలని బీజేపీ నాయకులకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా సూచించారు. మంగళవారం ఢిల్లీలో బీజేపీ తెలంగాణ నేతలకు అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన బియ్యం కుంభకోణాన్ని బయటపెట్టాలన్నారు. కేసీఆర్ అవినీతికి సంబంధించిన విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. హుజురాబాద్ తరహాలోనే రాబోయే ఎన్నికల్లో గెలవాలని నాయకులకు పిలుపునిచ్చారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా మీరు చేయాల్సింది మీరు చేయండి.. ప్రభుత్వపరంగా ఏమి చేయాలో తమకు వదిలేయాలని ఆయన పేర్కొన్నారు. ఇకపై తెలంగాణలో తరచూ పర్యటిస్తానని నాయకులకు అమిత్‌షా హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ వర్సిటీలను టీఆర్ఎస్ నిర్వీర్యం చేస్తోంది: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



వరంగల్: ప్రభుత్వ వర్సిటీలను టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "విద్యార్థుల జీవితాలు బాగుచేయడానికే నా ఏడేళ్ల సర్వీసు త్యాగం చేశా.టీఆర్ఎస్ సర్కార్ ప్రైవేటు యూనివర్సిటీలకు మేలు చేస్తోంది. చెంచాగిరి చేసేందుకు నేను బీఎస్పీలో చేరలేదు, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే చేరా.పేదలు చదవకుండా చేసేందుకు సీఎం కేసీఆర్ కుట్ర చేస్తున్నారు. పాలకులకు పేదలు చదువుకుంటే ప్రశ్నిస్తారని భయం.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వర్సిటీలకు 10వేల కోట్లు విడుదల చేయాలి. న్యాయం జరిగే వరకూ బీఎస్పీ నిద్రపోదు. బీఎస్పీని ప్రగతిభవన్‌కు పంపండి. బహుజన రాజ్యంకోసం పోరాడుదాం. విద్యా, వైద్యం, స్వయం ఉపాధి కల్పించడమే బీఎస్పీ లక్ష్యం" అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

# మీరే పరిష్కరించుకోండి..

## విద్యుత్ సమస్యపై ఏపీ, తెలంగాణకు కేంద్రం సూచన




న్యూఢిల్లీ: విద్యుత్ బకాయిల చెల్లింపు వ్యవహారంలో వివాదాలను రాష్ట్రాలే పరిష్కరించుకోవాలని కేంద్ర విద్యుత్ శాఖ స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఉభయులకు సూచించినట్లు రాజ్యసభలో కేంద్రం వెల్లడించింది. వైసీపీ సభ్యుడు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఇంధన శాఖ మంత్రి ఆర్కే సింగ్ ఈ సమాధానం ఇచ్చారు.



## గత రబీలో కేసీఆర్ ధాన్యాన్ని ఎందుకు ఇవ్వలేదు?: కిషన్‌రెడ్డి

ఢిల్లీ: గత రబీలో సీఎం కేసీఆర్ ధాన్యాన్ని ఎందుకు ఇవ్వలేదు? అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాయిల్డ్ రైస్ కొనబోమని తెలంగాణ ప్రభుత్వమే లేఖ రాసిందన్నారు.రా రైస్, బాయిల్డ్ రైస్ కలిపి 27.39 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాలన్నారు. ఎఫ్‌సీఐకి ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. భవిష్యత్‌లో బాయిల్డ్ రైస్ ఇవ్వబోమని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందన్నారు.సీఎం కేసీఆర్ కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హుజురాబాద్ ఓటమి తర్వాతే కేసీఆర్ బియ్యం అంశం లేవనెత్తారన్నారు.మెడపై కత్తిపెట్టి రాయించుకున్నారని కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## క్షమాపణ చెప్పారు, మంత్రిని అలానే ఉంచారు: రాహుల్



న్యూఢిల్లీ: లఖింపూర్‌లో రైతులను కారుతో తొక్కిచంపించిన ఘటనలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా తేనిని మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి డిమాండ్ చేశారు. రైతులకు క్షమాపణ చెప్పి, మంత్రిని మాత్రం పదవి నుంచి తొలగించలేదని మోదీపై విమర్శలు గుప్పించారు. అజయ్ మిశ్రాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభ, రాజ్యసభలో విపక్ష ఎంపీలు మంగళవారంనాడు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పార్లమెంటులోని గాంధీ విగ్రహం నుంచి విజయ్ చౌక్ వరకూ ఈ ప్రదర్శన నిర్వహించారు. అజయ్ మిశ్రాను పదవి నుంచి తొలగించాలని, ఆయనపై కేసు నమోదు చేయాలని ఎంపీలు నినాదాలు చేశారు.విపక్ష ఎంపీల నిరసన ప్రదర్శనలో పాల్గొన్న రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, లఖింపూర్ ఘటనపై విపక్షాలు మరోసారి తమ వాణి వినిపించాల్సి వస్తోందని అన్నారు. మంత్రి కుమారుడు రైతులను పొట్టనపెట్టుకున్నారని, ఇది మామూలు ఘటన కాదని, దీని వెనుక కుట్ర ఉందని నివేదిక పేర్కొందని, అయినా ప్రధాని దీనిని ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. "మీరు (ప్రధాని) క్షమాపణలు (రైతులకు) చెప్పారు. కానీ మంత్రిని మాత్రం తొలగించలేకపోయారు" అని రాహుల్ నిలదీశారు. కేంద్రం తక్షణం మంత్రికి ఉద్వాసన పలకాలని డిమాండ్ చేశారు.



# వారానికి 4 రోజులపని



వారానికి ఆరు రోజుల పని నుంచి వారానికి 5 రోజుల పనికి చాలా కార్పోరేట్ కంపెనీలు.. ప్రభుత్వ సంస్థలు వచ్చాయి. ఇప్పుడు వారానికి నాలుగు రోజుల పని విధానం వైపు అంతా అడుగులు వేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా భారత ప్రభుత్వం ఈ విధానంపై మొగ్గు చూపుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. భారత్ లో వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు, వృత్తిపరమైన భద్రతపై నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను అమలు చేసే అవకాశం ఉందని ఒక సీనియర్ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. ఈ కొత్త కోడ్‌ల ప్రకారం, ప్రస్తుతం ఉన్న ఉపాధి, పని సంస్కృతికి సంబంధించిన అనేక అంశాలు మారవచ్చు. ఈ మార్పులు ఉద్యోగుల టేక్-హోమ్ జీతం, పని గంటలు, వారపు రోజుల సంఖ్యతో సహా మరిన్ని విషయాల్లో జరగొచ్చని తెలుస్తోంది. లేబర్ కోడ్‌లు అమలు అయితే, భారతదేశంలోని ఉద్యోగులు ప్రస్తుత ఐదు రోజుల పనివారానికి భిన్నంగా, వచ్చే ఏడాది నుండి నాలుగు రోజుల పనివారాన్ని ఆస్వాదించగలిగే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రతిపాదన వచ్చినా వారానికి 48 గంటల పనిని పూర్తి చేయాలని కార్మిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేయడంతో ఆ నాలుగు రోజుల్లో ఉద్యోగులు 12 గంటలు పని చేయాల్సి ఉంటుంది. అంటే వారంలో నాలుగు రోజుల పాటు ప్రతి రోజూ 12 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. మిగిలిన మూడు రోజులు సెలవు దినాలుగా ఉంటాయి. లేబర్ కోడ్‌లు కూడా ఒకసారి అమలులోకి వస్తే, ఉద్యోగుల టేక్-హోమ్ చెల్లింపులో తగ్గింపు ఉంటుంది. సంస్థలు అధిక ప్రావిడెంట్ ఫండ్ బాధ్యతను భరించవలసి ఉంటుంది. ప్రతిపాదిత లేబర్ కోడ్‌లను అంచనా వేస్తున్న నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కొత్త చట్టాలు ఉద్యోగులు వారి బేసిక్ పే.. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)ను లెక్కించే విధానంలో పెద్ద మార్పును తీసుకువస్తాయి. ఈ కొత్త కోడ్‌ల ప్రకారం, ప్రతి నెలా వారి పీఎఫ్ ఖాతాకు ఉద్యోగుల కంట్రిబ్యూషన్ పెరుగుతుంది. దీని వలన నెలవారీ ఇంటికి తీసుకువెళ్ళే జీతం(టెక్ హోమ్) తగ్గుతుంది. నిబంధనలు అలవెన్స్‌లను 50 శాతానికి పరిమితం చేశాయి. అంటే జీతంలో సగం ప్రాథమిక వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్‌కు సహకారం ప్రాథమిక వేతనం, డియర్‌నెస్ అలవెన్స్ తో కూడిన ప్రాథమిక వేతనం శాతంగా లెక్కిస్తారు. ప్రస్తుత లేబర్ నిబంధనల ప్రకారం, పీఎఫ్ బ్యాలెన్స్‌కు యజమాని శాతం-ఆధారిత సహకారం ఉద్యోగి ప్రాథమిక వేతనం.. డియర్‌నెస్ అలవెన్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ఒక ఉద్యోగి జీతం 50,000 నెలకు ఉంటే, వారి బేసిక్ పే 25,000 కావచ్చు. మిగిలిన 25,000 అలవెన్స్ లలోకి వెళ్ళవచ్చు. అయితే, ఈ బేసిక్ పే పెరిగితే, మరింత పీఎఫ్ తీసివేయడం జరుగుతుంది. తద్వారా ఇన్-హ్యాండ్ జీతం తగ్గుతుంది. యజమాని/కంపెనీ సహకారం పెరుగుతుంది. లేబర్ కోడ్‌లు ఖరారు అయినతరువాత వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలులోకి రానుంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నాలుగు లేబర్ కోడ్‌ల క్రింద నిబంధనలను ఖరారు చేసింది. ఇప్పుడు కార్మికులు ఉమ్మడి సబ్జెక్ట్ అయినందున రాష్ట్రాలు తమ వంతుగా నిబంధనలను రూపొందించాలి. ఈ నాలుగు లేబర్ కోడ్‌లు వచ్చే ఆర్థిక సంవత్సరంలో 2022-23లో అమలులోకి వచ్చే అవకాశం ఉంది, ఎందుకంటే పెద్ద సంఖ్యలో రాష్ట్రాలు వీటిపై ముసాయిదా నిబంధనలను ఖరారు చేశాయి" అని సీనియర్ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ పిటిఐ పేర్కొంది. "ఫిబ్రవరి 2021లో ఈ కోడ్‌లకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను ఖరారు చేసే ప్రక్రియను కేంద్రం పూర్తి చేసింది. అయితే కార్మికులు అనేది ఉమ్మడి సబ్జెక్ట్ కాబట్టి, రాష్ట్రాలు కూడా వీటిని ఒకేసారి అమలు చేయాలని కేంద్రం కోరుతోంది."

## బోనకల్ మండలంలో మిషన్ భగీరథ త్రాగునీటి అవగాహన సదస్సు



బోనకల్ ,డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి: మధిర సబ్ డివిజన్ పరిధిలోని బోనకల్ మండలంలోని తూటికుంట్ల మరియు గోవిందపురం గ్రామంలో గ్రామ ప్రజలకు మరియు విద్యార్థి , విద్యార్థులకు మిషన్ భగీరథ త్రాగునీటి ఉపయోగాలు మరియు ఆర్ ఓ నీరు త్రాగటం వల్ల కలుగు నష్టాలను గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, డి ఈఈ నరసింహారావు ,ఏ ఈఈ ఎర్ర శ్రీనివాస రావు మరియు ల్యాబ్ సిబ్బంది నగేష్, శ్రీనివాస్, రమేష్ అదేవిధంగా గ్రామాలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో గణితం ప్రధాన పాత్ర పోషిస్తుంది

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21(ప్రజాపాలన) : ప్రతి ఒక్కరి జీవితంలో గణితం ప్రధాన పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి, జిల్లా విద్యాధికారి పార్య అశోక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 22న గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సంఖ్యా వ్యవస్థ, ఘనన సంఖ్యతో పాటు శ్రీనివాస రామానుజన్ జీవిత విషయాలను తెలియజేయాలని, విద్యార్థులకు గణితం పట్ల ఆశక్తి పెంచాలని తెలిపారు. విద్యార్థుల జీవితాల్లో గణితం ప్రధాన పాత్ర పోషిస్తుందని, వివిధ రకాల పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి పెరిగే విధంగా గణిత దినోత్సవాన్ని జరపాలని, క్విజ్, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించాలని,గణితం బోధించేటప్పుడు ప్రయోగశాల ను వినియోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగావివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం సుధాకర్, పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్ బాబు, శిశు సంక్షేమ శాఖ కో ఆర్డినేటర్ భరత్,సత్యనారాయణమూర్తి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సుప్రసిద్ధ కథకుడు కీ. శే. గూడూరి సీతారాం గారి పేరిట నిజాం కాలేజీలో బంగారు పతకం ఇవ్వడానికి డిపాజిట్ చేసిన గూడూరి వేణు గారు నిజాం కాలేజీ ప్రిన్సిపాల్ తదితరులు

## యూనిట్లు దాటితే.. కరెంట్ భారం




హైదరాబాద్, డిసెంబర్ 21, :రాష్ట్రంలో ఐదేళ్ల విరామం తర్వాత విద్యుత్ చార్జీలు పెంచేందుకు సిద్ధమవుతున్న రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు పేదలపై మాత్రం కరుణ చూపనున్నాయి. నెలకు 50 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే పేదల గృహాలకు చార్జీల పెంపు నుంచి మినహాయింపు ఇవ్వాలని డిస్కంలు నిర్ణయించినట్లు తెలిసింది. చివరిసారిగా ఉమ్మడి ఏపీలో 0?50 యూనిట్లలోపు గృహ వినియోగ విద్యుత్ చార్జీలు పెంచారు. గృహ కేటగిరీలో 0?50 యూనిట్లలోపు వినియోగానికి ఒక్కో యూనిట్‌కు రూ. 1.45 పైసలు, 51?100 యూనిట్లలోపు వినియోగానికి రూ. 2.60 పైసలు, 101?200 యూనిట్ల వరకు వినియోగానికి రూ. 4.30 పైసల చొప్పున ప్రస్తుతం డిస్కంలు విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నాయి. తాజాగా 0?50 యూనిట్లలోపు మినహా మిగిలిన అన్ని గ్రూపుల వినియోగదారుల విద్యుత్ చార్జీలు పెరగనున్నట్లు తెలిసింది. డిస్కంల నిర్ణయంతో 0?50 యూనిట్లలోపు వినియోగించే దాదాపు 40 లక్షల వరకు పేదల గృహాలకు ఊరట లభించనుందని అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో అన్ని కేటగిరీల విద్యుత్ కనెక్షన్లు కలిపి మొత్తం 1.64 కోట్లు ఉన్నాయి. అందులో 1.2 కోట్ల గృహ, 25 లక్షలు వ్యవసాయ, 15.6 లక్షల వాణి జ్య, 1.01 లక్షల పారిశ్రామిక, 2.8 లక్షల ఇతర కేటగిరీల కనెక్షన్లున్నాయి. నెలకు 51?100, 101?200 ఆపై యూనిట్లు వినియోగమయ్యే దాదాపు 80 లక్షల గృహాలకు సంబంధించిన విద్యుత్ చార్జీలను పెంచాలని డిస్కంలు నిర్ణయించినట్లు సమాచా రం. ఇతర రాష్ట్రాల్లో వినియోగదారుల నుంచి వ సూలు చేస్తున్న చార్జీలపై విద్యుత్ సంస్థలు అధ్యయనం చేశాయి. పలు రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రం లో గృహ, పరిశ్రమల కేటగిరీల చార్జీలు తక్కువగా ఉన్నట్లు నిర్ధారణకు వచ్చాయి. ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్ చార్జీలను ప్రామాణికంగా తీసుకొని వాటికి మించకుండా రాష్ట్రంలోనూ చార్జీల పెంపు ను ప్రతిపాదించేందుకు సిద్ధమయ్యాయి. వివిధ కేటగిరీలు, వినియోగం ఆధారిత గ్రూపు ల మధ్య ఉన్న భారీ వ్యత్యాసాలను సైతం డి స్కంలు కొంత వరకు తగ్గించి హేతుబద్ధీకరణ చేపట్టినట్లు తెలిసింది. గృహ కేటగిరీలో 101? 200 యూనిట్లు, ఆపై వినియోగ గ్రూపుల మధ్య ఉన్న తీవ్ర వ్యత్యాసాలను కాస్త తగ్గించనున్నారు. దీంతో మధ్యతరగతిపై ఈసారి విద్యుత్ చా ర్జీల భారం భారీగానే పడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా వారి విద్యుత్ బిల్లులు దాదాపు రెట్టింపయ్యే అవకాశాలున్నాయి. సగటున యూనిట్‌పై రూపాయి వరకు టారిఫ్ పెంచి ఈ ఆదాయ లోటును పూడ్చుకోవాలని డిస్కంలు భావిస్తున్నట్లు తెలిసింది. నిర్దేశిత గడువులోగా విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను డిస్కంలు సమర్పించని నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) సోమవారం ప్రత్యేక విచారణ నిర్వహించతలపెట్టింది. ఆలోగా విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనలను డిస్కంలు సమర్పించవచ్చని తెలిసింది.

## గోహరి దళితుల హత్యాకాండకు కారణం అగ్రకుల అహంకారమే : జె.బి రాజు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :దేశమంతా సిగ్గుపడాల్సిన ఘటన ఉత్తరప్రదేశ్ లోని గోహరి లో జరిగిందని, ఒక దళిత కుటుంబాన్ని అన్యాయంగా దారుణంగా హత్య చేశారని అన్నారు ప్రముఖ అంబేద్కరిస్ట జెబిరాజు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో అఖిల భారత కుల అసమానతా నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక,రాజ్యాంగం వచ్చాక ఇలాంటి ఘోరాలు జరగడం దారుణం అన్నారు. యూపీ వెళ్లి వచ్చిన నిజానిర్ధారణ కమిటీ రిపోర్ట్ ను చూశాక అక్కడ న్యాయ వ్యవస్థ ఎంత దయనీయంగా ఉందొ కళ్ళకు కట్టినట్లు తెలుస్తుందన్నారు. దీనిని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి యూపీ ముఖ్యమంత్రి యోగిని బర్తరఫ్ చేయాలన్నారు. నిందితులను వదిలిపెట్టి బాధితులపై తప్పుడు కేసులు పెడుతున్నారని,ఈ ఘటన పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు బండారి లక్ష్మయ్య, గురుమిల్ల రాజు,తలారి నరేష్, లక్ష్మీ దేవి,గద్దం సదానందం,జె. చక్రవర్తి, ఎస్. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధుకు నిధులు విడుదలపై జడ్పీ చైర్మన్ కమల్ రాజు హర్షం

### సీఎం కేసిఆర్,మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు కృతజ్ఞతలు

### ఖమ్మం జిల్లా చింతకాని మండలంకు మరో రూ. 100 కోట్లు విడుదల



ఖమ్మం, (ప్రజాపాలన ప్రతినిధి)దళిత బంధు పథకం అమలు కొరకు మరో రూ. 100 కోట్ల నిధులను ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలానికి సీఎం కేసీఆర్ విడుదల చేయడం పట్ల జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు హర్షం వ్యక్తం చేస్తూ, సీఎం కు దళితుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే దళిత బంధు పథకం అమలు కు పైలట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో చింతకాని మండలంను సీఎం కేసీఆర్ ఎంపిక చేసి 100 కోట్ల నిధులు విడుదల చేసిన విషయం తెలిసిందే. దళితబంధు పథకం అమలులో భాగంగా ముందుగానే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఆదేశాలమేరకు నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలకు ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేసింది. నిధులను ఆయా జిల్లా కలెక్టర్ల ఖాతాల్లో జమ చేసింది.



## ఫస్ట్ క్లాస్ గోవాలో థర్డ్ క్లాస్ నేతలు ఉన్నారు: కేజ్రీవాల్



పనాజీ: గోవా ఫస్ట్ క్లాస్ రాష్ట్రమని అయితే అక్కడ థర్డ్ క్లాస్ నేతలు ఉన్నారని భారతీయ జనతా పార్టీని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్. గోవా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంగళవారం పనాజీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బీజేపీ సహా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు."గోవా ఫస్ట్ క్లాస్ రాష్ట్రం. కానీ ఈ రాష్ట్రాన్ని థర్డ్ క్లాస్ నేతలు ఏలుతున్నారు. గోవాకు ఇంకా మంచి రాజకీయ నాయకులు కావాలని నేను అనుకుంటున్నాను. గోవాలో ఇప్పటి వరకు ఉన్న పార్టీలే దేశంలోనూ ఉన్నాయి. ఈ 60 ఏళ్లలో అవినీతిని వారేమైనా అంతం చేయగలిగారా? కానీ మేము అధికారంలోకి రాగానే గోవాను అవినీతి రహిత రాష్ట్రంగా మారుస్తాం" అని కేజ్రీవాల్ అన్నారు.

## అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం



ఇబ్రహీంపట్నం :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో 13, 21వార్డులలో పలు అక్రమ కట్టడాలను కూల్చివేసిన మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ తో పాటు సిబ్బందిలి ఇప్పటికే పలు వార్డుల లో గత 15రోజుల నుంచి ఏలాంటి నోటీసులు లేకుండా నేరుగా కూల్చిస్తుమమని,100:/. రుసుము చెల్లించాల్సిన ఉందని,లేని పక్షంలో కూల్చివేస్తామని, ఏలాంటి ఒత్తిడి లకు లోనీ కాకుండా పారదర్శకంగా వ్యవహరిస్తునని కమిషనర్ యూసుఫ్ తెలిపారు. ఇకనైనా ఇబ్రహీంపట్నం ప్రజలు ప్రతి ఒక్కరు నగర పంచాయితీకి ఇండ్ల టాక్సీ కట్టాలని అదే విధంగా పరిమిషన్ లేని ఇండ్లను వారి సిబ్బందితో కలిసి కూల్చివేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

## హెూపి చారిటబుల్ సొసైటీ వారి సహకారంతో చేతిబోరు ఏర్పాటు

### ప్రారంభించిన ఎంపిటిసి హైమావతి



బోనకల్ ,డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం హెూపి చారిటబుల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మండలంలో చొప్పకట్లపాలెం గోవిందపురం ఎస్సీ కాలనీ కేజీవిబి బోనకల్ మరియు రామచంద్రపురం వివిధ గ్రామాలకు 4 చేతి బోర్లు ఏర్పాటు చేయడం జరిగినది. చొప్పకట్లపాలెంలో చేతి బోరును ఎంపీటీసీ కోటపర్తి హైమావతి ప్రారంభించారు. అదేవిధంగా వివిధ గ్రామాల వారు ఆ సమస్త వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె నాగరాజు ,కిలారూ సురేష్, తన్నీరు పుల్లారావు, వడ్డే నరేష్, రామచంద్ర రావు ,పుల్లయ్య ,హనుమంతరావు ,హెూప్ సమస్త సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేకపిల్లలు, ఆవు దూడలపై వీధికుక్కల వీరంగం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేది 21 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం పరిధిలో. తిప్పాయి గూడెం గ్రామంలో



వీధి కుక్కల వీరంగం తో వేటకుక్కలతో పోరాటం చేయలేక గ్రామస్తులు బిక్కుబిక్కుమంటున్న ప్రజలు వాపోతున్నారు ఇదిలా ఉండగా గొర్రెల మేకల పై ఆవు దూడ లపై వీరంగం ఎక్కుపెట్టి కుక్కల సామర్థ్యాన్ని పెంచుకుంటున్నాయి కుక్కలను అరికట్టే విధంగా నష్టపోయిన రైతుకు సీత బిక్షపతి ఆర్థిక సహాయం అందివ్వాలని. ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారికి తగు న్యాయం చేయాలని తెలిపారు గొర్రెల మేకల కార్మికులకు ను ప్రభుత్వం ఆదుకోవాలని గొల్ల కురుమ సంఘం నాయకులు ప్రశాంత్ యాదవ్ కోరారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పంచాయతీ గుమాస్తా కు ఆర్థిక సాయం





బోనకల్ డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ల పాడు గ్రామ పంచాయతీ గుమస్తాగా పని చేస్తున్నా వేల్పుల హనుమంతరావు గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. గత ఐదు సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. హనుమంతరావు కి ఆర్థిక సాయం గా ఆరోగ్యం పూర్తిగా తగ్గాలని, ఆళ్లపాడు సిపిఎం గ్రామ శాఖ అన్ని విధాల సహాయంగా ఉంటుందని 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం గా అందజేసినారు. అనంతరం పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ తరపున మరియు ఆలి బంధువులు లు, ఫ్రెండ్స్ తరుపున ఆరోగ్యం నిమిత్తం 25 వేల రూపాయలను మండల పంచాయతీ అధికారి చేతుల మీదగా ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. హనుమంతరావు నన్ను గుర్తుంచుకొని నాకు ఆర్థిక సాయం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, కలకోట పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఆళ్ళపాడు పంచాయతీ కార్యదర్శి పరశురాం, ఎండి హాలీ, తదితరులు పాల్గొన్నారు.

## సాయి భరత్ , అజయ్ లని ఘనంగా సన్మానించిన స్కై జిమ్ క్రీడాకారులు



బెల్లంపల్లి: డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: గత ఆదివారం నాడు బెల్లంపల్లి పట్టణం లోని నెంబర్ టు గ్రౌండ్లో ఎయిర్టెల్ హైదరాబాద్ మారథాన్ వార్ నిర్వహించిన 10,5, కిలోమీటర్ల పరుగు పందాల్లో పాల్గొని ప్రథమ స్థానాలను పొందిన సాయి భరత్, అజయ్ లను స్థానిక స్కై జిమ్ నిర్వాహకులు,బిల్డర్ లు మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు మాట్లాడుతూఅతి చిన్న వయసులో మెరిట్ విజయాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.భవిష్యత్తులో మరెన్నో విజయాల్ని సాధించాలని బెల్లంపల్లికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కై జిమ్ ట్రైనర్ సదానందం, బాలు, గిరిప్రసాద్ క్రీడాకారులు అరవింద్, విజయ్ సేన తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్లు కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, సింగిరెడ్డి పద్మా రెడ్డి



మేడిపల్లి, డిసెంబర్21 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4,5 డివిజన్‌లోని ఎన్ ఐ ఎన్ కాలనీలో 24 లక్షలతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్లు కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,సింగిరెడ్డి పద్మా రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ సామల బుచ్చిరెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, పాల్గొన్నారు.అనంతరం కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.ఎన్ఐఎన్ కాలనీ వాసులకు ఎలక్షన్ లో ఇచ్చిన మాట ప్రకారం పూర్తిస్థాయిలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తి చేశామని అలాగే కాలనీవాసులకోరిక మేరకు తాగునీటి సమస్య,శాశ్వతమైన బస్ స్టాప్ స్థలం,అంగన్వాడి కేంద్రం రేషన్ డీలర్ షాప్,సీనియర్ సిటిజన్స్ కోసం,కాలనీవాసుల కోసం గ్రంథాలయం మరియు పార్కులోవాకింగ్,వ్యాయామం వసతులు మొదలైనవి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆసర్ల బీరప్ప కురుమ,పప్పు సత్యనారాయణ, అంజయ్య, ప్రశత్,శ్రీనివాస్ గౌడ్,సింగిరెడ్డి రాజు రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,నాగరాజు, బాలరాజు, శివ,స్థానిక నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## సేవ యే మా మార్గం సేవ యే మా లక్ష్యం



మధిర సేవ సమితి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ మధిర డిసెంబర్ 21ప్రజా పాలన ప్రతినిధిమధిర సేవా సమితి", మరియు "హరే రామ హరే కృష్ణ" ఆధ్వర్యంలో పేద మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీమధిర పట్టణ మధిర పరిసర గ్రామల నిరుపేద మహిళలకు ఈరోజు స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంఆవరణ నందు మదిర సేవా సమితి సహకారంతో, హరే రామ హరే కృష్ణ వారి ఆర్థిక సహకారం 50% సబ్సిడీ అమౌంట్ తో నిరుపేద మహిళలకు ఆర్థిక స్వావలంబన కొరకు "కుట్టు మిషన్లు" పంపిణీ చేసినారుఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి జిల్లా ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు శ్రీ ఇరుకుళ్ల లక్ష్మీ నరసింహారావు సేవా సమితి అధ్యక్షులు ప్రసాదరావు, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు కపిలవాయి జగన్ మోహన్ రావు, హరే రామ హరే కృష్ణ మధిర వ్యవస్థాపకులు ముప్పసాని రాధాకృష్ణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ దాచేపల్లి ముత్యాలు చేతుల మీదుగా పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పేద మహిళలకు సబ్సిడీ మీద కుట్టు మిషన్లు పంపిణీ చేయుట మహిళలకు ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడుతున్నదని ఈ సందర్భంగా సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవా సంస్థలను కొనియాడారుఈ సందర్భంగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఇరుకుళ్ల లక్ష్మీనరసింహాని ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ పల్లపోతు ప్రసాదరావు, కోమటిడి శ్రీనివాసరావు, మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి,యర్రా లక్ష్మణ్, ఇరుకుళ్ల సురేష్ , దూపుగుంట్ల లక్ష్మీనారాయణ, తమ్మారపు శ్రీను టీచర్ పాల్గొన్నారు

## క్రిస్మస్ ను పురస్కరించుకొని చిన్నారులకు బహుమతుల ప్రధానం



ఎర్రుపాలెం డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: మండలం లోని బనిగండ్లపాడు గ్రామంలో వ్యాకుల మాత దేవాలయం నందు క్రీస్తు జన్మదినం డిసెంబర్ 25 సందర్భంగా చిన్నారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ బహుమతులను ఫాదర్ ప్రవీణ్ సహాయ సహకారాలతో, ఫాదర్ అంథోని చేతుల మీదగా చిన్నారులకు అందజేసినారు. ఈ కార్యక్రమం లో ఫాదర్ అంతోని మాట్లాడుతూ క్రిస్మస్ గురించి వివరిస్తూ, చిన్నారులు దేవునితో సమానం అని, ప్రతి సంవత్సరం చిన్నారులకు బహుమతులు అందజేస్తున్నామని, బహుమతులు సహాయం చేసినందుకు ఫాదర్ ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. క్రిస్మస్ అంటే ఏసుప్రభు పుట్టుకను గుర్తు చేస్తుందని ఆయన చెప్పారు. క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బలుసు పాటి సురేష్ పంతులు పాల్గొన్నారు.

## వాదన వినకుండా అవమానించడం బీజేపీ కుట్ర

### బీజేపీ పెద్దలపై ఎమ్మెల్యే సండ్ర విసుర్లు..



తల్లాడ, డిసెంబర్ 21 (ప్రజా పాలన న్యూస్): గత మూడు రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన తెలంగాణ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు వాదన వినకుండా బీజేపీ పెద్దలు కుట్రపూరితంగా వ్యవహరించడం దారుణమైన చర్య అని సత్తుపల్లి శాననసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఖండించారు. మంగళవారం తల్లాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ మంత్రులు, పార్లమెంటు సభ్యులు ఢిల్లీలో ఉండగా వారి వాదన వినకుండా ప్రెస్ మీట్ పెట్టి తెలంగాణ ప్రభుత్వాన్ని అవమానించే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు వస్తే గౌరవించాల్సిందే అవహేళనగా, తెలంగాణ ప్రభుత్వంపై కుట్రపూరితమైన వ్యవహరించడం పనికిమాలిన చర్య అన్నారు. వారిని అవమానిస్తే తెలంగాణ ప్రజలను అవమానించినట్లేనని పేర్కొన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు రాష్ట్ర, కేంద్ర సంబంధాలతో ధాన్యాన్ని కొనుగోలు చేశారని, చరిత్రలో ఎప్పుడు ఇలాంటి వాదన రాలేదన్నారు. ఎన్నికల్లో భాగంగా ఉత్తరప్రదేశ్, పంజాబ్ లో లక్షల కోట్ల రూపాయలు కల్పించి తెలంగాణకు అన్యాయం చేశారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, వైరా మార్కెట్ ఉపాధ్యక్షులు దూపాటి భద్రరాజు, టిఆర్ఎస్ జోనల్ చైర్మెన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉప్పల్ రాడార్ మోటార్స్ లో పియాగో కొత్త డిజైన్ అప్రిలియా స్కూటర్ ప్రారంభోత్సవం



మేడిపల్లి, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్‌లోని రాడార్ మోటార్స్ లో జరిగిన కార్యక్రమంలో అప్రిలియా ఎస్ ఆర్ 160 కొత్త స్కూటర్ ను విడుదల చేశారు. స్కూటర్ ప్రియుల కొరకు పియాగో ఇండియా సంచలనాత్మక కొత్త డిజైన్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఉప్పల్ రాడార్ మోటార్స్ హెడ్ టుడబ్ల్యూ బిజినెస్ బిజు సుకుమారన్ జెడ్ ఎమ్ సౌత్, అశోక్ రెడ్డి దేవిరెడ్డి ప్రొప్రైటర్ రాడార్ మోటార్స్ పాల్గొన్నారు. వినియోగదారులు ఇప్పుడు రీడిజైన్ చేయబడిన ఎస్ ఆర్160 శ్రేణి ద్వారా అప్రిలియా డిఎన్ఏని అనుభవించవచ్చని అతిథులు చెప్పారు. అప్రిలియా యొక్క అద్భుతమైన కొత్త డిజైన్ లుక్ హెూస్టలు 160 సి సి 3 హై పవర్ %ఫీ%1 ఇంజన్‌ను అందించడంతోపాటు పెర్ఫార్మెన్స్ రైడింగ్ అనుభూతిని అందజేస్తుందని, సరికొత్త అప్రిలియా ఎస్ ఆర్160 మంచి ధరకే లభిస్తుందని వారు తెలిపారు. ఎస్ ఆర్ 160 రూ. 1,17,494 ఎక్స్ షోరూమ్ మరియు అప్రిలియా ఎస్ఆర్ 125 ధర 107595 ఎక్స్ షోరూమ్ పూణేలో, ఇది భారతదేశంలోని అన్ని డీలర్‌షిప్‌లలో దొరుకుతుంది ప్రారంభ మొత్తానికి 5000 రూపాయలతో బుక్ చేసుకోవచ్చని, సుధాన్షు అగర్వాల్ హెడ్ 2 వీలర్ బిజినెస్ పియాజియో ఇండియా తెలిపారు. కొత్త అప్రిలియా ఎస్ ఆర్ 160 విడుదలను ప్రకటించేందుకు, స్కూటర్లలో పెద్ద చక్రాలతో కూడిన వినూత్న డిజైన్‌గా ఎస్ ఆర్ ఇప్పటికే అనుభవ విభాగాన్ని సృష్టించిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఉప్పల్ రాడార్ మోటార్స్ షోరూమ్‌లో అప్రిలియా ఎస్ ఆర్ 160కి బుకింగ్‌లు ప్రారంభించినట్లు రాడా మోటార్స్ ప్రొప్రైటర్ అశోక్ రెడ్డి దేవిరెడ్డి తెలిపారు, కొత్త ఎస్ ఆర్ 160 శ్రేణి తెలుపు, నీలం, బూడిద ఎరుపు మరియు మ్యాట్ నలుపు రంగులలో అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

## ఖిరిడి గ్రామ పంచాయతీకి సెక్రటరీ ని నియమించాలి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (ప్రజాపాలన) : జిల్లాలోని వాంకిడి మండలంలో గల ఖిరిడి గ్రామ పంచాయతీలో పంచాయతీ సెక్రెటరీ లేక పోవడంతో గ్రామ సమస్యలు నిలిచిపోయాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సెక్రెటరీ మెటర్నటీ సెలవు పెట్టి నేటికీ 20 రోజులు గడుస్తున్నా కార్యదర్శి లేకపోవడంతో గ్రామ సమస్యలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయన్నారు. గత నెల పెన్షన్స్ కొరకు కొంతమంది వృద్ధుల వేలిముద్రలు పడక పెన్షన్ నిలిచిపోయాయని,దీని వలన వృద్ధులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. కొన్ని ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే పత్రాలు అవసరం ఉంటుందని కార్యదర్శి లేకపోవడంతో దరఖాస్తు చేసుకోవడానికి ఆలస్యం అవుతుందన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీకి సొంత భవనం లేక కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంచాయతీ సెక్రెటరీ నియమించి, పంచాయతీ భవనం నిర్మించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్, సభ్యులు దుర్గం రాజ్కుమార్, బోర్కుటే శ్యామ్ రావు లు పాల్గొన్నారు.

## ఈ నెల 31న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

### ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్

మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 21, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 31వ తేదీన ఉదయం 10.30 గం?లకు సర్వసభ్య సమావేశం నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో నకాలంలో హాజరు కావాలని కోరారు.

## యువత విలువైన సమయాన్ని వృధా చేయద్దు: బెల్లంపల్లి ఏసిపి ఎడ్ల మహేష్



బెల్లంపల్లి: డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండ తమ విలువైన సమయాన్ని చదువు, క్రీడలపై కఠోర దీక్ష తో సాధన చేస్తే అనుకున్నది సాధించవచ్చని బెల్లంపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ అన్నారు. మంగళవారం నాడు స్థానిక డిగ్రీ కళాశాలలో బెల్లంపల్లి రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "యువత భవిత" అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.ఆధునిక కాలంలో వస్తున్న సాంకేతికతను ఉపయోగించుకుని ముందుకు సాగాలని చూసించారు. లక్ష్యం లేకుండా సరదాలకు, సెల్‌ఫోన్లకు, మద్యానికి, డ్రగ్స్‌కు అలవాటై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.యువత కి విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పోలీసులు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.పూర్తి శిక్షణ కి పోలీస్ సహకరిస్తుందని తెలిపారు. షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై మానస మాట్లాడుతూ ప్రస్తుతము సైబర్ నేరాలు పెరిగిపోవడం వల్ల ఇంట్లో తల్లిదండ్రులకు, బంధువులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లం పల్లి రూరల్ఇన్స్పెక్టర్ జగదీష్, బెల్లంపల్లి షీ టీమ్ ఇన్చార్జ్ ఎస్ఐ మానస,తాళ్లగురిజాల ఎస్ ఐ సమ్మయ్య ,గంగాధర్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 22, డిసెంబరు 2021

# అభివృద్ధి బాటల్లో యూపీ ప్రజలు

'భారతదేశమంటే ఇప్పుడు కేవలం సోమనాథ్ మందిరాన్ని సుందరీకరించడం కాదు, సముద్రంలో వేలాది కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్ నిర్మించడం కూడా. భారతదేశమంటే, కేవలం బాబా కేదార్‌నాథ్ మందిర నిర్మాణం మాత్రమే కాదు, మనకు మనం స్వయంగా అంతరిక్షంలోకి వెళ్లడం కూడా. భారతదేశం అంటే, అయోధ్యలో రామమందిర నిర్మాణం మాత్రమే కాదు, ప్రతి జిల్లాలోనూ వైద్య కళాశాలలు ప్రారంభించడం కూడా. భారతదేశం అంటే బాబా విశ్వనాథ మందిరాన్ని భవ్యంగా మార్చడం మాత్రమే కాదు, లక్షలాది పేదప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించడం కూడా..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల కాశీనాథ్ విశ్వనాథ్ కారిడార్‌ను ప్రారభించిన సందర్భంగా అన్నారు. ఈ వాక్యాలు చాలు భారతదేశ భవిష్యత్ పట్ల ఆయన ఆలోచనలు ఏ విధంగా ఉన్నాయో చెప్పడానికి. ఈ దేశంలోని కోట్లాది ప్రజల మనోభావాలకు అనుగుణంగా భారతీయ పూర్వవైభవాన్ని పునరుజ్జీవింపచేయడమే కాదు, భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రరాజ్యాల్లో ఒకటిగా మార్చేందుకు మోదీ సాగిస్తున్న కృషి ఆయన మాటల్లోనే మనకు అర్థమవుతుంది. నరేంద్రమోదీ లాంటి నేత సారథిగా ఉన్న భారతీయ జనతాపార్టీ దేశమంతటా అధికారంలో ఉంటే దేశ రూపురేఖలు ఏ విధంగా మారుతాయో చెప్పేందుకు ఇవాళ ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న బృహత్తర మార్పులే కారణం. లక్నోలో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న ఒక యువకుడు బిహార్ సరిహద్దుల్లో ఉన్న తన స్వంత జిల్లా ఘాజీపూర్‌కు రోడ్డుమార్గం ద్వారా ప్రయాణం చేసేందుకు గతంలో కనీసం 15 గంటలు పట్టేది. ఈ రెండు ప్రాంతాల మధ్య రైలు ప్రయాణానికి 9 గంటలు పట్టినా రిజర్వేషన్ అంత సులభంగా దొరకదు. ఇప్పుడు లక్నో నుంచి ఘాజీపూర్ వెళ్లేందుకు పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వే ఉన్నది. గత నెల 16న ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ ఎక్స్‌ప్రెస్ వే ద్వారా కేవలం 4 గంటల్లో లక్నో నుంచి ఘాజీపూర్‌కు చేరుకోవచ్చు, లక్నోలో పనిచేస్తున్న ఘాజీపూర్ యువకులు ప్రతి వారాంతం తమ ఇళ్లకు వెళ్లేందుకు ఈ మార్గం వీలు కల్పిస్తుంది. అంతేకాదు, దీన్ని ఢిల్లీ సరిహద్దుల్లోని గ్రేటర్ నోయిడా వరకు విస్తరించారు. 2018 జూలైలో ప్రారంభించిన ఈ ఎక్స్‌ప్రెస్ వేను కేవలం 36 నెలల్లో నిర్మించారు. రాష్ట్రంలోని నలు మూలలకు చేరుకునేందుకు వీలుగా ఇది ఇతర ఎక్స్‌ప్రెస్ వేలతో అనుసంధానమవుతోంది. రెండు రోజుల క్రితం ప్రధాని ప్రారంభించిన గంగా ఎక్స్‌ప్రెస్ వే ఇంతకంటే బృహత్తరమైనది. షాజహాన్‌పూర్‌లో ప్రధాని ప్రారంభించిన ఈ ఎక్స్‌ప్రెస్ వే ఢిల్లీ నుంచి ప్రయాగ్ రాజ్‌కు కేవలం ఏడు గంటల్లో వెళ్లేందుకు వీలు కల్పిస్తుంది, రూ. 36,200 కోట్లతో నిర్మిస్తున్న ఈ రహదారి ఉత్తరప్రదేశ్‌లోనే అత్యంత పొడవైనది. దీని పొడవునా పారిశ్రామిక కారిడార్లను నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవే కాదు, యూపీలో గోరక్‌పూర్ లింక్ ఎక్స్‌ప్రెస్ వే, బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేతో పాటు రాష్ట్రమంతటా అనేక అభివృద్ధి ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణమవుతున్నాయి, దీనితో యూపీలో 1200 కి.మీ. మేరకు ఎక్స్‌ప్రెస్ వే నెట్‌వర్క్ నిర్మితమవుతోంది. అంటే దేశంలో 28 శాతం ఎక్స్‌ప్రెస్ వే యూపీలోనే ఉన్నట్లు లెక్క. దేశంలో ఎక్కడా లేని విధంగా అయిదు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్న రాష్ట్రంగా యూపీ త్వరలో గుర్తింపు పొందనుంది. గ్రేటర్ నోయిడాలో ఆసియాలోనే అతి పెద్ద విమానాశ్రయం శరవేగంగా నిర్మాణమవుతోంది. ఇటీవలే రూ. 2319 కోట్లతో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభం కాగా, జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటుచేసేందుకు యూపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.ప్రధాని మోదీ దూరదృష్టి, యోగి ఆదిత్యనాథ్ సమర్థ పాలన మూలంగా యూపీలో ఆర్థిక వ్యవస్థ గత అయిదేళ్లలో పటిష్ఠంగా మారిందనడానికి ఎన్నో ఉదాహరణలున్నాయి, ఇవాళ దేశంలో అన్ని రాష్ట్రాలకంటే పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయమైన రాష్ట్రంగా యూపీ గుర్తింపు పొందింది, యోగి హయాంలో దాదాపు 14 వేల కోట్ల మేరకు పెట్టుబడులు రాగా, మైక్రోసాఫ్ట్, ఎంఏక్యు సాఫ్ట్‌వేర్, పెప్సికో రూ. 2866 కోట్లతో తమ ప్లాంట్లను నెలకొల్పాయి, సులభతర వ్యాపారం జరిగే రాష్ట్రాల్లో యూపీ రెండవ స్థానంలో ఉన్నది. ఆదిత్యనాథ్ ప్రవేశపెట్టిన ఒక జిల్లా- ఒక ఉత్పత్తి పథకం కారణంగా అనేక గ్రామీణ జిల్లా, హస్తకళల పరిశ్రమలు బలోపేతమయ్యాయి, ఎగుమతులు 38 శాతం పెరిగాయి. 90 లక్షల సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ)లు యూపీ ఆర్థికవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి, యూపీలో ఇప్పుడు నిరాఘాటంగా అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కొనసాగుతోంది. గతంలో కంటే ఇప్పుడు ఉద్యోగావకాశాలు మెరుగవుతున్నాయి. కరోనా సమయంలో తిరిగివచ్చిన వలస కార్మికులు ఇప్పుడు రాష్ట్రం దాటి బయటకు వెళ్లేందుకు ఇష్టపడడం లేదు. యూపీలోని రక్షణ కారిడార్‌లో నిర్మిస్తున్న బ్రహ్మోస్ ఎయిర్ స్పేస్ కేంద్రంలో అత్యంత కీలకమైన క్షిపణుల నిర్మాణం జరుగనున్నది. యోగి చేపట్టిన కట్టుదిట్టమైన చర్యల ఫలితంగా గతంలో కంటే ఇప్పుడు శాంతిభద్రతల పరిస్థితి ఎన్నో రెట్లు మెరుగైంది, నేరాల రేటు గణనీయంగా పడిపోయింది.అభివృద్ధి దృక్పథం కలిగిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కలిసి పనిచేస్తే రాష్ట్రం ఎంత వేగంగా అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందో ఉత్తరప్రదేశ్‌ను చూసినవారెవరికైనా అర్థమవుతుంది. మోదీ అభివృద్ధి నినాదం వెనుక ఉన్న నిజాయితీని గ్రహించినందువల్లే ఆ రాష్ట్ర ప్రజలు 2014 నుంచి బీజేపీని అధికంగా ఆదరించడం ప్రారంభిచారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి తిరుగులేదని ఇప్పటి వరకూ వెలువడిన అనేక సర్వేలు వెల్లడించాయి. ఉత్తరప్రదేశ్‌లో తూర్పు, పశ్చిమ యూపీతో సహా అన్ని ప్రాంతాల్లో బీజేపీకి జనం మద్దతు ఉన్నదని, బీజేపీ ఓటు శాతం మరింత పెరుగుతుందే కాని తగ్గే అవకాశాలు లేవని ఈ సర్వేలు స్పష్టం చేశాయి. బీజేపీకి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఆధిక్యత రీత్యా ఆ పార్టీని ఎదుర్కోవడం అంత సులభం కాదని లోక్‌నీతి –సిఎస్‌డిఎస్ డైరెక్టర్ ఇటీవల ఒక జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. భారతీయ జనతాపార్టీ అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ అధికారంలో ఉండడం వల్ల, మొత్తం పార్టీకి ఒకే ఒక అభివృద్ధి సిద్ధాంతం ఉండడం వల్ల జరిగే ప్రయోజనాలు ఉత్తరప్రదేశ్ ప్రజల అనుభవంలోకి వచ్చాయి. దేశమంతటా ప్రజలకు ఇదే అనుభవం రావాలంటే అవినీతి, అక్రమాలు, కుటుంబపాలనకు నిలయాలుగా మారిన రాష్ట్రాల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌ను, ప్రాంతీయ పార్టీలను ఓడించి బీజేపీని అధికారంలోకి తేవాలి. దేశమంతటా సురక్షితమైన, సుస్థిరమైన, వేగవంతమైన అభివృద్ధి అప్పుడే సాధ్యమవుతుంది.

# అమెరికాలో ద్రవ్యోల్బణం - ఇండియాలో ఆర్థిక వృద్ధి




మన ప్రభుత్వానికి ఇష్టం ఉన్నా, లేకున్నా, ఈ నయా ఉదారవాద విధానాలను కొనసాగించుతూ వున్నంత కాలం, అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగితే ఇక్కడ కూడా పెంచాల్సిందే. ఆ విధంగా పెంచడాన్ని ఎంత కాలంపాటు వాయిదా వేస్తావో అంత కాలమూ విదేశీ పెట్టుబడులు మన దేశాన్ని వదిలి తిరిగి వెనక్కి ప్రవహిస్తూనే వుంటాయి. రూపాయి విలువ పడిపోతూనే వుంటుంది. ద్రవ్యోల్బణం పెరుగుతూనే వుంటుంది. అందుచేత మన ఆర్థిక వృద్ధి బ్రహ్మాండం అని ఆర్థిక మంత్రి ప్రదర్శిస్తున్న డాబు నిరాధారమైనది. మొదటి కారణం: ప్రజల కొనుగోలుశక్తి కొరవడినందున వారి వినిమయం తగ్గిపోతోంది. రెండవది: అమెరికాలో తలెత్తిన ద్రవ్యోల్బణం కారణంగా మన ఆర్థిక వ్యవస్థపై వచ్చే బాహ్య ఒత్తిడులు మన ద్రవ్య విధానాన్ని మరిన్ని ఆంక్షలపాలు చేస్తాయి. కరోనా అనంతర కాలంలో భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ బలంగా కోలుకుంటోందన్న బూటకపు ప్రకటన దేశ ఆర్థిక మంత్రి డిసెంబరు 11న చేశారు. అదేరోజు వార్తాపత్రికలు అమెరికాలో ద్రవ్యోల్బణం వేగం పుంజుకుంటోందన్న వార్తను కూడా ప్రచురించాయి. 2020 నవంబరుతో పోల్చితే 2021 నవంబరు నాటికి ద్రవ్యోల్బణం రేటు 6.8 శాతం పెరిగిందని ఆ వార్త తెలియజేసింది. అమెరికాలో గత నలభై ఏళ్ళలో ద్రవ్యోల్బణం ఎప్పుడూ ఇంత ఎక్కువగా పెరిగింది లేదు. అక్కడ 1980 తర్వాత ఎప్పుడూ పెరగనంత ఎక్కువగా ఒక్క నవంబరు 2021 లోనే 58 శాతం మేరకు పెట్రోలు ధర పెరిగింది. కాని ఇదేమీ పట్టించుకోకుండా మన ఆర్థిక మంత్రి మన ఆర్థిక వృద్ధి గురించి ఆనందంగా గొప్పలు చెప్పుకుంటున్నారు. నయా ఉదారవాద వ్యవస్థ ఉచ్చులో మన ఆర్థిక వ్యవస్థ చిక్కుకుని ఉన్నంతకాలం మన ఆర్థిక వృద్ధి పురోగమించే అవకాశాలకు ఈ పరిస్థితి వలన ముప్పు తప్పదన్న సంగతి గుర్తించినట్టులేదు. అమెరికాలో కరోనా కాలంలో ఏకంగా 2 కోట్ల 10 లక్షల మంది తమ ఉద్యోగాలను కోల్పోయారు. వారిలో అత్యధికులకు ఇంకా ఉద్యోగాలు తిరిగి రాలేదు. ఆ భారీ నిరుద్యోగం దెబ్బ నుండి అమెరికా ఇంకా కోలుకోని పరిస్థితిలో ఇంత ఎక్కువగా ద్రవ్యోల్బణం ఉండడం పైకి వింతగానే కనిపిస్తుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగిపోయి దానిని అందుకునేంతగా ఉత్పత్తి లేనందున సరుకుల ధరలు పెరిగి దాని ఫలితంగా వచ్చిన ద్రవ్యోల్బణం కాదిది. సరుకుల సరఫరాలో ఏర్పడిన తక్షణ చిక్కుముడులకు తోడు స్పెక్యులేషన్ పెరగడం, కృత్రిమంగా ధరలను పెంచడం వలన వచ్చింది. ఈ చిక్కుముడుల నుండి బైటపడడానికి కొంతకాలం పట్టవచ్చు. అందుచేత ఈ ద్రవ్యోల్బణం 2022 నడిమి దాకా కొనసాగే అవకాశాలున్నాయి. ఐతే దాని ప్రభావం మనదేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. ఇప్పటికే మన దేశ ప్రజల వినిమయ స్థాయి పడిపోయినందువలన ఆర్థిక వృద్ధి తక్కువ స్థాయిలో కొనసాగుతోంది. దానికి అమెరికన్ ద్రవ్యోల్బణం తాలూకు ప్రభావం తోడై మన వృద్ధి వేగాన్ని మరింత దెబ్బ తీసే ప్రమాదం ఉంది. అమెరికన్ ఫెడరల్ రిజర్వు బోర్డు (మన దేశంలో రిజర్వుబ్యాంకు వంటిది) మార్కెట్ లో నగదు లభ్యతను మరింత సరళతరం చేసే దిశగా వ్యవహరిస్తోంది. అందుకుగాను మార్కెట్‌కు బాండ్లను అమ్మి ధనాన్ని సేకరిస్తోంది. ఆ నగదును మార్కెట్‌లోకి (ఉద్దీపన పథకాల రూపంలో) పంపుతోంది. దానికి తోడు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలపై వడ్డీ రేట్లను అతి తక్కువ స్థాయిలో, దాదాపు సున్నా వడ్డీకి అతి సమీపంగా, కొనసాగిస్తోంది. ఇప్పుడు వచ్చిన ద్రవ్యోల్బణం కారణంగా ఈ విధానాన్ని అనుకున్నంత కాలంపాటు కొనసాగించలేకపోవచ్చు. బాండ్ల కొనుగోలును తగ్గించుకుంటూ, ఇంకోవైపు రుణాలపై వడ్డీ రేట్లను కూడా పెంచక తప్పదు. ఇంతవరకూ అమెరికాలో వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నందువలన తమ పెట్టుబడులపై ఎక్కువ వడ్డీ లభించే దేశాలకు అమెరికా నుండి పెట్టుబడి తరలిపోతోంది. మన దేశానికి కూడా ఆ కారణంగానే విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. అమెరికా తో పోల్చితే ఇక్కడ వడ్డీ రేట్లు ఎక్కువ. ఇలా వస్తున్న విదేశీ పెట్టుబడులతో మన విదేశీ మారక నిల్వలు పెరిగాయి. విదేశీ వ్యాపారంలో ఏర్పడే లోటును చెల్లించడానికి ఈ నిల్వలు తోడ్పడుతున్నాయి. వాస్తవంగా ఆ చెల్లింపులు పోగా, ఇంకా మన విదేశీ మారకపు నిల్వలు పెరుగుతూనే వున్నాయి.ధరలు పెరిగితే వాటిని అదుపు చేయడానికి ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం అనేది సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో సాధారణంగా చేపట్టకూడని చర్యగా పరిగణిస్తారు. అదే విధంగా సరుకుల సరఫరాను పెంచి తద్వారా ధరలను తగ్గించే ప్రయత్నాలను కూడా చేయరు. అందువలన మార్కెట్ శక్తులు (పెట్టుబడిదారీ వర్గం) తమంతట తాము అదుపు చేసేవరకూ ద్రవ్యోల్బణం ఉంటుంది. వడ్డీరేట్ల పెంపు కూడా దానితోపాటు ఉంటుంది. ఈ పరిస్థితిలో భారతదేశం నుండి విదేశీ పెట్టుబడులు వెనక్కి మళ్ళడం అనివార్యం. అలా వెనక్కి పోయి చివరికి మన విదేశీ మారకపు నిల్వలు హరించుకుపోయే ప్రమాదం ఉంది.విదేశీ వ్యాపారంలో చేయవలసిన చెల్లింపులకు కావలసిన విదేశీమారకపు ద్రవ్యంలో లోటు ఏర్పడితే అప్పుడు విదేశీ మారకపు ద్రవ్యాన్ని పొందడానికి ఎక్కువ రేటును చెల్లించాల్సి వస్తుంది. అంటే డాలరుతో పోల్చితే మన రూపాయి విలువ మరింత ఎక్కువగా తగ్గిపోతుంది. పైగా విదేశీ నిల్వలు తగ్గిపోతున్నాయనగానే విదేశీ మారకపు వ్యాపారంలో మన రూపాయి విలువ మరింత పడిపోతుంది. మరో విధంగా చెప్పాలంటే అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగితే ఇండియాలో రూపాయి విలువ పడిపోతుంది.ఆ విధంగా రూపాయి విలువ పడిపోయిన ప్రతీసారీ, మనం విదేశాలనుండి దిగుమతి చేసుకునే సరుకుల రేట్లు పెరుగుతాయి. అన్నింటికన్నా మనం దిగుమతి చేసుకునే చమురు ఉత్పత్తుల రేట్లు మరీ పెరుగుతాయి. వాటి ధరలు పెరగ్గానే ఇక్కడ దాని ప్రభావం వలన మన నిత్యావసర సరుకుల రేట్లు పెరిగిపోతాయి. దానివలన మన ద్రవ్యోల్బణం పైకి ఎగబాకుతుంది. ఆ విధంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాల నుండి మనవంటి మూడో ప్రపంచ దేశాలకు ద్రవ్యోల్బణం తరలివస్తుంది. గతంలో ఒక దేశం నుండి ఇంకొక దేశానికి పెట్టుబడులు రావాలన్నా, పోవాలన్నా ఆ రాకపోకలపై ఆంక్షలు ఉండేవి. నయా ఉదారవాద శకంలో అటువంటి ఆంక్షలేవీ లేవు. అందుచేత ఇప్పుడు చాలా వేగంగా మనదేశంనుండి విదేశీ పెట్టుబడులు వెనక్కి తరలిపోతాయి. వాస్తవానికి అమెరికాలో తలెత్తిన ద్రవ్యోల్బణపు ప్రభావం మన దేశంమీద పడనుంది అన్న అంచనాకు రావడంతోటే, ఇంకా పెట్టుబడులు ఇక్కడి నుండి తరలడం మొదలవక మునుపే, విదేశీ చెల్లింపులలో లోటు ఏర్పడనుంది అన్న ముందస్తు అంచనాతో అప్పుడే రూపాయి విలువలో 16 పైసల మేరకు తగ్గిపోయింది. నవంబరు నెలలో అమెరికాలో సంభవించిన ద్రవ్యోల్బణం గురించిన వార్త రాగానే జరిగిన ఈ తరుగుదల ఇటీవల కాలంతో పోల్చితే చాలా ఎక్కువ. ఇప్పుడు విదేశీ వ్యాపారంలో వచ్చే లోటును చెల్లించడానికి కావలసిన విదేశీ మారకపు ద్రవ్యాన్ని మన దేశంలోకి ఆకర్షించాలంటే, మన రూపాయి విలువను పడిపోకుండా నిలబెట్టాలంటే, మన దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోయి మన సగటు కొనుగోలుశక్తి పడిపోకుండా ఉండాలంటే, మన అధికారులు మన దేశంలో వడ్డీ రేట్లను కూడా పెంచాల్సిందే. నయా ఉదారవాద విధానాల చట్రంలో మనం ఎంచుకోగలిగిన దారి ఇదొక్కటే. అలా వడ్డీ రేట్లు పెంచితే ఇక కోవిడ్ దెబ్బనుండి మన ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం అనేది మరింత కష్టం అవుతుంది.మన ప్రభుత్వానికి ఇష్టం ఉన్నా, లేకున్నా, ఈ నయా ఉదారవాద విధానాలను కొనసాగించుతూ వున్నంత కాలం, అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగితే ఇక్కడ కూడా పెంచాల్సిందే. ఆ విధంగా పెంచడాన్ని ఎంతకాలంపాటు వాయిదా వేస్తావో అంతకాలమూ విదేశీ పెట్టుబడులు మన దేశాన్ని వదిలి తిరిగి వెనక్కి ప్రవహిస్తూనే వుంటాయి. రూపాయి విలువ పడిపోతూనే వుంటుంది. ద్రవ్యోల్బణం పెరుగుతూనే వుంటుంది. అందుచేత మన ఆర్థిక వృద్ధి బ్రహ్మాండం అని ఆర్థిక మంత్రి ప్రదర్శిస్తున్న డాబు నిరాధారమైనది. మొదటి కారణం: ప్రజల కొనుగోలుశక్తి కొరవడినందున వారి వినిమయం తగ్గిపోతోంది. రెండవది: అమెరికాలో తలెత్తిన ద్రవ్యోల్బణం కారణంగా మన ఆర్థిక వ్యవస్థపై వచ్చే బాహ్య ఒత్తిడులు మన ద్రవ్య విధానాన్ని మరిన్ని ఆంక్షలపాలు చేస్తాయి.ఒక నయా ఉదారవాద ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏవిధంగా పని చేస్తుందో ప్రస్తుత పరిస్థితి మన ముందు స్పష్టంగా చూపిస్తోంది. నయా ఉదారవాద విధానాలకు పూర్వం ఉన్న వ్యవస్థలో, అంటే ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ అమలు అవుతూవచ్చిన కాలంలో, అమెరికాలో ఏర్పడే ద్రవ్యోల్బణం కారణంగా మన దేశ ఆర్థిక వ్యవస్థకు వచ్చే ప్రత్యేకమైన ఇబ్బంది ఏదీ ఉండేది కాదు. మహా అయితే, అమెరికాలో ధరలు పెరిగినందువలన, మన దేశం నుండి అక్కడికి ఎగుమతి చేసే సరుకులమీద పరిమితులు ఆ దేశం విధించి వుండేది. దానివలన వచ్చే ఇబ్బందులను తట్టుకోడానికి మన దేశం బైట నుండి చేసుకునే దిగుమతులపై కొన్ని పరిమితులను అదనంగా విధించివుండేది. అటు ఎగుమతులు తగ్గినమేరకు ఇటు దిగుమతులు కూడా తగ్గివుండేవి. ఈ తగ్గుదల కారణంగా తగ్గిపోయే ఆర్థిక కార్యకలాపాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచి వుండేది.ప్రభుత్వ నియంత్రణ ఉన్న ఆర్థిక వ్యవస్థలో ప్రతీ ప్రభుత్వమూ తన ఆర్థిక వ్యవస్థను బాహ్య ఒత్తిడుల నుండి కాపాడుకోగలిగిన శక్తి కలిగివుండేది. సంపన్న దేశాలలో సంభవించే ద్రవ్యోల్బణం నుంచి గాని, మాంద్యం నుంచి గాని తన వ్యవస్థను కాపాడుకుంటూ ఆ దుర్లక్షణాలు తన దేశ తీరాలను తాకకుండా చూసుకోగలిగిన శక్తి మూడవ ప్రపంచ దేశాలకు ఉండేది.కాని, నయా ఉదారవాద వ్యవస్థలో ద్రవ్య పెట్టుబడి దేశాల ఎల్లలను దాటి యథేచ్ఛగా రాకపోకలను సాగించగలుగుతుంది. దిగుమతులపై ఆంక్షలను విధించడాన్ని నయా ఉదారవాదం ఒప్పుకోదు. కన్నెర్ర చేస్తుంది. ఆ కారణంగా ప్రతీ దేశమూ అంతకుముందున్న ఆర్థిక స్వయం ప్రతిపత్తిని, తన ఆర్థిక వ్యవస్థను విదేశీ ప్రభావాలనుండి కాపాడుకునే శక్తిని కోల్పోతుంది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో సంభవించే ప్రతీ మార్పు మూడవ ప్రపంచ దేశాలపై బలమైన ప్రభావాన్ని కలిగిస్తుంది. దాని వలన ఆ యా ప్రభుత్వాలకు ఇష్టం ఉన్నా, లేకున్నా, అనివార్యంగా కొన్ని విధానపరమైన నిర్ణయాలను అవి తీసుకోవలసి వస్తుంది. ఒత్తిడి చాలా అసాధారణమైన వేగంతో కలుగుతుంది. ద్రవ్య పెట్టుబడి స్వేచ్ఛగా సంచరించగలడం, దానితోబాటు వస్తువులు, సేవలు కూడా దేశాల ఎల్లలను అధిగమించి సంచరించగలడం వలన ద్రవ్యోల్బణం, మాంద్యం వంటి దుర్లక్షణాలు కూడా వాటితోబాటు చాలా వేగంగా వ్యాపిస్తాయి. అందుచేత ఇండియా వంటి దేశాలలో ఇక్కడ అంతర్గతంగా ఉన్న కారణాల వల్లనే గాక, అమెరికా వంటి సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో జరిగే పరిణామాల వలన కూడా నిరుద్యోగం అదనంగా మరింతగా పెరుగుతుంది. నయా ఉదారవాద విధానాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించే మోడీ ప్రభుత్వం భారతదేశ ప్రజలను రానున్న కాలంలో మరిన్ని కష్టాల లోకి నెట్టబోతున్నది.

## పరిపక్వత

దేనికైనా సమయం రావాలి
మొగ్గలు ముచ్చటైన పూలవ్వడానికైనా
కాయ – పండి రాలడానికైనా ...
నల్ల మబ్బు వర్షించాలి
నదీనదాలు ప్రవహించాలి
అంతటా అన్నం పండి , అందరికీ ఆకలి
తీరే
అద్భుత లోకం అవనీ స్థలిపై
ఉదయించడానికి సమయం రావాలి !
కొన్ని సమయాలు
మనిషి బతుకుని విధ్వంసం చేస్తాయి
చిట్లిపోయిన విత్తనంలోనుంచి
మొక్క పుట్టినట్లు
సారా పురుగు సోకి శరీరం శిథిలమయ్యే
మానవ వృక్షం తాజాగా తిరిగి మళ్లీ
పచ్చదనం వెదజల్లాలి.. ఎలా ?
ఏ సత్యాన్వేషకుని చేతుల్లోని
సుకార్యాన్నైనా
సుక్రియనైనాజి
ముందుగా ఆ మనిషే కాపాడుకోవాలి
దురలవాట్ల దుర్వాసనా దుష్టుల
సాంగత్యమూ
కడు దూరమైపోవాలి చెడు దగ్ధమవ్వాలి
సజ్జనుడైన మనిషిగా ప్రకాశించాలి
సమయం రావాలి దేనికైనా
మత్తుమందు నుంచి మంది విముక్తి
కావడానికైనా
హృదయమిచ్చిన మనిషికి
ప్రాణమివ్వడానికైనా
నిజం –అగ్ని శిఖై అది శాఖోపశాఖలై
విశాల ప్రపంచంలోకి విస్తరించడానికైనా
సమయం దేనికైనా రావాలి
చూడదగిన దృశ్యాన్ని
దేన్నైనాజి
చూడాల్సిన కోణంలో చూడగలగాలి
కళ్లు తెరుచుకోవాలి

..లి

## మనిషి కనిపిస్తాడు

వాడి గుప్పెట్లో
మట్టితో పాటు గింజల్ని పోసి
చల్లించండి.
చిట్టి పాదాలకు
మట్టి స్పర్శను చూపి
లేత చూపుకు మొలక గుర్తుల్ని
పరిచయం చేయండి.
నేల ఒడిలో వదిలిపెట్టండి.
మొక్కలతో కబుర్లు చెప్పుకుంటూ
మురిసిపోనీయండి.
పచ్చని అందాల మధ్య
కేరింతలు పారనీయండి.
పూల మధ్యలో
నవ్వులను ఏరుకోనీయండి.
మొగ్గలను ముద్దుపెట్టుకోనీయండి
పూతలను తాకనీయండి.
కాయలపై కోరికను తీర్చుకోనీయండి



చురుకుతనంపై కరుకుతనం
చూపకండి.
రోజూ కొంత సమయాన్ని
ఖర్చు చేసుకోనీయండి.
విస్తృతంగా ఎగరనీయండి.
విశాలంగా విహరించనీయండి.
నేల ఆనందిస్తుంది.
పచ్చిక పులకిస్తుంది.
మనసు వికసిస్తుంది.
మనిషి కనిపిస్తాడు.

..ఆ

## అక్రమ ఇసుక తరలిస్తున్న ఎనిమిది మంది బైండోవర్



ఇబ్రహీంపట్నం డిసెంబర్21( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని కోమటికొండాపూర్ గ్రామానికి చెందినటువంటి ఇసుకను తరలిస్తున్నా 8 మంది వ్యక్తులను పట్టుకోని ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయడం జరిగినది అని ఎస్సై జి సురేష్ తెలిపినారు.

## ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదు: ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



వెల్గటూర్, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం చరిత్రలో ఎప్పుడు బాగుపడలేదు అని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వెల్గటూర్ మండలం లోని రాజారామ్ పల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. రైతు నేల స్వభావానికి అనుకూలంగా సాగు చేస్తాడని అతని కి కొద్దిపాటి కమతం లో పండిస్తాడు ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇవ్వాలి దేశంలో ఎక్కడ లేని ఆంక్షలు తెలంగాణలో ఎందుకు ఐకేపీ కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలి రైతులతో పెట్టుకునేవాడు బాగుపడలేదు తెలంగాణ తీసుకున్న ఇందుకేనా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి మెరుగు మురళి, సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రావు, జితేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి వ్యవస్థతో ఆర్థిక పురోగతి: జడ్పి సిఈఓ జానకిరెడ్డి





వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజాపాలన : రహదారి వ్యవస్థ చక్కగా ప్రతి గ్రామం ఆర్థికంగా వృద్ధి సాధిస్తుందని జడ్పి సిఈఓ జానకిరెడ్డి అన్నారు. మోమిన్పేట్ మండల పరిధిలోని వేంకవనంపల్లి గ్రామంలోని పెద్ద వాగు దగ్గర జడ్పి నిధులతో గ్రామ సర్పంచ్ శశిధర్ రెడ్డి పూజా కైంకర్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి సిఈఓ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. గ్రామంలో రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని వివరించారు. గ్రామంలోని ఏ వార్డులో సమస్యలు ఎక్కువగా ఉన్న వాటిని గుర్తించి ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఉదయం గ్రామ సమస్యలు తెలుసుకొనుటకు వార్డు వార్డు తిరుగుతున్నామని తెలిపారు. పారిశుద్ధ్య పనులు వెనువెంటనే పూర్తి చేయిస్తున్నామని అన్నారు. అభివృద్ధిలో భాగంగా ప్రతి వార్డులో సిసి రోడ్డు సౌకర్యం ఉండేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైఎస్ చైర్మన్ బి.విజయ్ కుమార్, ఎంపిటిసి గోవర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ క్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్లూరులో హనుమాన్ మందిర్ నిర్మాణానికి భూరి విరాళం: సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజాపాలన : పట్లూరు గ్రామంలో హనుమాన్ మందిర్ నిర్మాణానికి కె.రజిని సంపత్ రావు భూరి విరాళం అందజేశారని గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ అన్నారు. మంగళవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో హనమాన్ మందిర్ నిర్మాణానికి కె.రజిని సంపత్ రావు 25 వేల రూపాయల చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. రజిని సంపత్ రావుకు వారి కుటుంబ సభ్యులకు పట్లూరు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

### క్రిస్మస్ కానుకలు పంపిణీ: ఎం.పిపి. కూనమల్ల లక్ష్మీ లింగయ్య



వెల్గటూర్, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : ఈ నెల 25న క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో క్రిస్టియన్ కుటుంబాలకు క్రిస్మస్ కానుకలను మండల పరిషత్ అధ్యక్షురాలు కునమల్ల లక్ష్మి లింగయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వరదరాజన్, మండల ప్రత్యేకాధికారి డా.నరేష్, ఎం.పి.డి.ఓ, రాజేష్, చర్చ్ ఫాస్టార్లు, క్రిస్టియన్ కుటుంబాలు పాల్గొన్నారు.

# పేదవాడి భూమిని కాజేసిన భూదాన్ బోర్డు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 21 ప్రజా పాలన ప్రతినిధి : భూదాన్ బోర్డు నుండి మాకు కేటాయించి ఇచ్చిన భూమిని తప్పుడు సర్టిఫికేట్లు సృష్టించి మాయం చేశారని ఇబ్రహీంపట్నం కు చెందిన మాశమోని ఐలేష్ అతని భార్య అనురాధ ఆరోపిస్తున్నారు. భూదాన్ బోర్డు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోభానాగర్ 58 సర్వే నెంబరు లో పట్టానెంబరు 306 లో 5 ఎకరాల భూమిని మాశమోని వెంకయ్య తండ్రి నరసింహ్మా కు 1979లో భూదాన్ బోర్డు కేటాయిస్తూ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసింది. 2010లో 600 ఎకరాల భూదాన్ భూములను ఎస్ఎస్ జి సంస్థకు ప్రభుత్వం కేటాయించగా దీంతో బాధితులకు ఎకరానికి 5.40000 వేలు నష్టపరిహారం అందజేసింది. అప్పటికే మాశమోని వెంకయ్య తండ్రి చనిపోవడంతో మాశ మోని ఐలేష్ బ్రతకడానికి వేలిన మాశమోని ఐలేష్ నష్టపరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. మా భూమి సర్వేనెంబర్ 306 /2 పోలేదని నెంబరు 307 మార్చి దొంగ సర్టిఫికెట్ను సృష్టించి భూదాన్ బోర్డు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, మాజీ పట్వారి జై శ్రీ రామ్ రెడ్డి తప్పు పడిందని భూదాన్ బోర్డు వారు తెలిపారు. కాగా కొద్ది రోజులకు దొంగ సర్టిఫికేట్ ను తయారు చేసిన మద్దెల విజయ్ కుమార్,మద్దెల అనిల్ కుమార్, మద్దెల సునీల్ కుమార్ కలిసి నష్టపరిహారం కాజేసినట్టు ఐలేష్ తెలుసుకున్నారు. 1979లో మాషా మోని వెంకయ్య పేరుమీద ఉన్నది 3%శీ%6/2 పట్టాదారులు ఉండగా దీంతో న్యాయం చేయాలని ఐలేష్ రెవెన్యూ అధికారులను ఇదిలా ఉండగా 2010లో 306/2 ఇట్టి భూమిని మార్చి 307 గా, మద్దెల విజయ్ కుమార్, మద్దెల సునీల్ కుమార్, మద్దెల అనిల్ కుమార్, కొత్తగా వచ్చిన వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారు, అది తెలుసుకొని మాశమోవనీ ఐలేష్, భూదా న్ బోర్డు చుట్టూ చెప్పులరిగేలా తిరిగా డు. కొంతకాలం మభ్యపెడుతూ వీఆరో, ఛైర్మెన్ నీకు న్యాయం చేస్తామని చెబుతూ వచ్చారు. విసిగిపోయిన ఐలేష్ న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాడు. నష్టపరిహారం కాజేసిన వారికి సహకరించిన అప్పటి తాహాసిల్దార్ విటల్ , ఆర్డిఓ రాజేందర్, మాజి విఆర్ఓ రామ్ రెడ్డి, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ రాజేందర్ రేడ్డి పై బాధితుడి పిటిషన్ వేశాడు . దీంతో కోర్టు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. తన భూమిపై దొంగ సర్టిఫికేట్ సృష్టించి వచ్చిన పరిహారం కాజేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఏడుగురిపై పిర్యాదు చేయగా 420 ,468, 471 ఐపీసీ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం సిఐ స్వామి అప్పట్లో తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రెవెన్యూ అధికారులకు లేఖ రాసినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన రెవెన్యూ అధికారులకు కేసుకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని ఆయన చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు భూదాన్ బోర్డు, ఆర్డీ ఓ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరిగి తిరిగి విసిగివేసారి శనివారం రోజు సీఎం క్యాంపు కార్యాలయం ముందు భార్య తన ముగ్గురు పిల్లలతో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్నం చేసిన సంగతి విదితవే. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎవెమ్మెల్యే మంచి రెడ్డినికలిసి భూదాన్ బోర్డు చేసిన విధానాన్ని తెలియజేసి ఇ మా భూమి మాకు ఇప్పించాలంటూ మొుర పెట్టకున్నాడు భూమికి సంబంధించిన ధృవ పత్రాలను చూపించి ఇవ్వాలని కోరారు తదనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ అనిత కు వినతి పత్రం అందజేశారు. నా దగ్గర భూమికి సంబంధించిన తగిన ఆధారాలు ఉన్నాయని ఏళ్ల తరబడి చెప్పులరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగానని, నాదగ్గరున్న పత్రాలను పరిశీలించి తమకు న్యాయం చేయాలని భార్యాపిల్లలతో ఐలేష్ వేడుకుంటున్నాడు.

## కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు జయప్రదం చేయాలి



కాగజ్ నగర్ డిసెంబర్21 ప్రజా పాలన ప్రతినిధి :సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ పట్టణంలోని నర్ సిల్క్ కాలనీలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిర్పూర్ నియోజకవర్గ నాయకులు కృష్ణా రెడ్డి, కాగజ్ నగర్ పట్టణ అధ్యక్షులు షేక్ దస్తగిర్ అధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ పిసిసి అధ్యక్షుడు,మాజీ రాజ్యసభ సభ్యుడు, వి హనుమంతు రావు మరియు సభావత్ రాములు నాయక్ గారిని కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు .ఈ సందర్బంగా ఇరువురు మాట్లాడుతూ ప్రతి బూత్ ఎన్రోలర్ వారి బూత్లో 100 మందికి తగ్గకుండ సభ్యత్వం నమోదు చేయించాలన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెల్లి ప్రజలను చైతన్యం చేయాలి అన్నారు. ఈ రెండు దొంగ ప్రభుత్వాలను ప్రజలు ఇంటికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తప్పకుండ గుర్తింపు ఉంటుందని, నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత మాదే అన్నారు.నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలు చేయించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ గారు, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ దాసరి వెంకటేష్, వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు రవిశంకర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీవర్ధన్, కౌన్సిలర్ మహేష్, మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్, ఎంపిటీసి లు తిరుపతి, మహేష్, మంగిలాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు యూసఫ్ ఖాన్, అబీబ్, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## స్వరాజ్య పాదయాత్రను జయప్రదం చేయండి

### దళిత శక్తి ప్రోగ్రాం బెల్లంపల్లి పట్టణ కన్వీనర్ ఎల్తూరి శంకర్



బెల్లంపల్లి: డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల ఎస్సీ, ఎస్ టి, బిసి వర్గాల రాజ్యస్థాపన కై జనవరి 1న దళిత శక్తి ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నుండి ప్రారంభ మయ్యే “స్వరాజ్య స్థాపన “పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని బెల్లంపల్లి పట్టణం దళిత శక్తి ప్రోగ్రాం కన్వీనర్ ఎల్తూర్తి శంకర్, జిల్లా కో కన్వీనర్ జంగంపల్లి రామస్వామి లు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు బెల్లంపల్లి పట్టణంలో స్వరాజ్య పాదయాత్ర గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన 10 వేల కిలోమీటర్ల పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఎస్సీ ఎస్ టి బీసీ వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. కల్వకుర్తిలో ప్రారంభమయ్యే స్వరాజ్య మహా పాదయాత్ర ముప్పై మూడు జిల్లాల మీదుగా హైదరాబాద్కు 2023మార్చి 15 చేరుకుంటుందని ఆ రోజున లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూరు, నియోజకవర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ సంజీవర్ధన్, ఎల్తూరి శంకర్, జిల్లా కో కన్వీనర్ జంగంపల్లి రామస్వామి, లింగంపల్లి రాజమ్, మండలం కన్వీనర్ కంబాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్రస్ లేని ఎన్ ఎస్ పి అధికారులు.. రైతులు ఇబ్బందులు



బోనకల్, డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి: సాగర్ నీళ్లు అందక రైతులు ఇబ్బందులు పడుతుంటే స్పందించిన సర్పంచ్ మర్రి తిరుపతిరావు అధికారులు రైతులపై ఎటువంటి స్పందన లేకపోవడం, ఆఫీస్ లకే పరిమితం అయ్యారని, అవగహన లేని జే ఇ శ్రీనివాసరావు సాగర్ నీళ్లు రాక రైతులు ఇబ్బంది పడుతు అధికారు లను అడగగా మాకు లస్కరులు లేరనీ మాకు ఆఫీస్ ల్లో చాలా పనులు ఉన్నాయి అని మీరే చేసుకొవాలని అంటున్నారు. పైపుల లో చేత్త పడితే తియకుండ రైతులే చేసుకొవాలని మీ సర్పంచ్ ని జెసిబి తో తీయమనండి పంచాయతీ నిదుల తో చేపించడి అని హిత బోదలు చేస్తు పిల్డ్ మీద కు రాకుండా జెసిబి చేసే పనులు లేనప్పటికీ ఉచిత సలహాలు ఇవ్వడం ఏంత వరకు సమంజసం అని రైతులు ఆవేదనా చేందుతున్నారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆళ్లపాడు మైనర్ కు సక్రమంగా నీళ్లు ఇవ్వాలని కొరుతున్నారు. సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో కాలువల్లో చేత్త తీయించి మేజర్ కాలువ వద్ద తలుపు తీయించి నీళ్లు వచ్చే విదంగ రైతుల తో కలిసి చర్యలు చేపట్టారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి ఆళ్లపాడు మైనర్ కు సక్రంమగా నీళ్లు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో బండి నాగేశ్వరరావు ,మరీదు వీరాబాబు, దరీశ రామారావు, షేక్ ఉద్ధడుసాహేబు ,శీతరాములు , రోశయ్య, రామరాజు, చిన్ని ,రాములు, పాల్గొన్నారు.

## డిపో మేనేజర్ బాబు నాయక్ ను కలిసి వినతి పత్రం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి :సోమవారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్ గూడా వయా కొంగరకలాన్ గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యము నిలిపివేసిన అందువలన పునరుద్ధరించాలని ఇబ్రహీంపట్నం టి ఎస్ ఆర్ టి సి డిపో మేనేజర్ బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆదిభట్ల మున్సిపాలిటీ ఫ్లోర్లీడర్ కౌన్సిలర్ పొట్టి రాములన్న వినతిపత్రం ఇచ్చి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఓబిసి కార్యదర్శి ప్రభాకర దండు మున్సిపాలిటీ బీజేవైఎం జి ఎస్ రావు ల మహేష్ రథసారథి కృష్ణ పాల్గొనడం జరిగింది .

## పోలీసుల అధ్వర్యంలో ఆదివాసులకు దుప్పట్ల పంపిణి



కాగజ్ నగర్ డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్రములోనే తిర్యాణి ప్రాంతంలో అత్యధికంగా చలి నమోదవుతున్న నేపద్యములో ఈరొజు తిర్యాణి పొలీసులు అధ్వర్యములో మణిక్యపూర్ పరిసర ఆదివాసిగూడేల వృద్దులకు వసుద స్వచ్చంద సంస్థ అందించిన 300 రగ్గులను అసిఫాబాద్ డి ఎస్ పి అర్ శ్రీనివాస్ అందించారు. ఈ సందర్బముగా అయన మాట్లడుతూ తిర్యని మండలంలో తెలుఉగు రాష్టాలలోనే అతి తక్కువ ఉష్నోగ్రతలు నమోదుతున్న నేపద్యములో తిర్యాణి పోలిసులు అదివాసుల స్తితిగతులను దృష్టిలొ పెట్టుకుని మారుమూల గుట్టలలోఉన్న మంగీ ,రొంపలీ ,పంగిడిమాదర ,మణిక్యపూర్ లలో రగ్గులు వివిద సంస్థల సహకారంతో తిర్యాణి ఎస్ ఐ పి రామరావు ప్రత్యేక చొరవతో అందిం చేందుకు కృషి చేస్తున్నాడని అందుకు ప్రత్యేకంగ అభినందిస్తున్నానని తెలిపారు .ఈ సందర్బముగా ఆయన మాట్లడుతూ చలి తీవ్రత అధికముగా ఉన్న నేపద్యములో వృద్దులు,చిన్నపిల్లలు జాగ్రత్తలు తీసుకొవాలని కొరారు . ఈకార్యక్రమములో రెబ్బెన సిఐ సతీశ్ కుమారు ఎస్ఐ రామరావు మాణిక్యపూర్ సర్పంచ్ వల్క రాదా రామచందర్ మంగి ఎం పి టి సి అమృత రావు సిబ్బంది తిరపతి ,బీమారావు , రఘు , వినొద్ , కురిసేంగా జంగు , గ్రామపటేల్లు పాల్గోన్నారు.

## క్రీస్తు జీవితంమానవాళికి ఆదర్శనీయం.. సెమీ క్రిస్టమస్ వేడుకలలో డాక్టర్ కోట రాంబాబు



ఎర్రుపాలెం డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం బేతనియ గాస్పెల్ హాల్ వారు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట రాంబాబు మాట్లాడుతూ లోకంలో సమస్త ప్రజలందరూ శాంతియుతంగా జీవించాలని, ప్రపంచానికి ప్రేమ, కరుణ, దయతత్వాన్ని పంచి లోకానికి శాంతి సందేశాన్ని అందించిన దివ్య స్వరూపుడు ఏసు క్రీస్తు అని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ప్రజలందరి హృదయాలు ఆనందం, సంతోషంతో నిండాలని, భగవంతుని కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ మహిళలకు చీరలను కానుకగా అందజేశారు.ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ ఆదాం ఏలిషా కోట , జర్మనీ దేశం నుండి వచ్చిన సహోదరి క్రిస్టిల్ల , పరిసర ప్రాంత పాస్టర్ లు మరియు సంగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించాలి

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజాపాలన : రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మంగళవారం జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలపై చర్చించడానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంంత్రి మాట్లాడుతూ థర్డ్‌వేవ్ వచ్చే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. వ్యాక్సినేషన్ వందశాతం పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గతంలో కరోనా నివారణకు జిల్లాలో అనేక చర్యలుతీసుకున్నామని గుర్తు చేశారు. ఇంతకు ముందు కూడా ఎలాంటి ఆపత్కర పరిస్థితులు వచ్చిన బాధ్యతగా వ్యవహరిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతుల పొలాలకు వెళ్లడానికి రోడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే పానాది రోడ్లు వేయడానికి సహకరించామని స్పష్టం చేశారు. దాని వలన రైతుల పంటను ఇంటికి తీసుకురావడానికి వీలైందని చెప్పారు. ముఖ్యంగా రైతుల భూములకు మార్కెట్‌లో విలువపెరిగిందని వివరించారు. రోడ్లు వేసిన దగ్గర రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. రైతులకు అందరికీ త్వరలో రబీ రైతుబంధు జమకానుందని అన్నారు. కొత్తగా పాసు పుస్తకాలు వచ్చిన రైతులకు, తప్పిదాల వల్ల గతంలో రైతు బంధు రాని రైతులందరికీ వచ్చేలా చూడాలని సూచించారు. చాలా మంది రైతులకు పాసుపుస్తకాలు పెండింగ్లో ఉన్నట్లు తెలస్తోందని, ధరణిలో పట్టా భూములు సైతం నిషేధిత జాబితాలో పడడం వలన ఎక్కడ వెళ్లిన రైతులు ఫిర్యాదులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. జిల్లాలో ఆర్అండ్‌బీ రోడ్లు గతంలో కురిసిన వర్షాలకు పాడవ్వడంతో ప్రమాదాలకు హేతువవుతుందని సూచించారు.

జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న బ్రిడ్జీలను వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ధ్వంసమైన ఆర్అండ్‌బీ, పంచాయతీ రోడ్లకు మరమత్తులు చేయాలని తెలిపారు. గ్రామాల్లో రోడ్లపై కేజీ వీల్స్ తో ట్రాక్టర్ వెళ్లడం వలన కూడా రోడ్లు పాడవుతున్నాయని గుర్తు చేశారు. అధికారులు ఇలాంటి వాటిని రోడ్ల మీదకు రాకుండా చూడాలని అన్నారు. గతంలో రెండు సార్లు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్య సిబ్బంది సేవలు చేశారు. మున్ముందు కూడా అదే స్ఫూర్తితో పనిచేసేలా హెల్త్ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రభుత్వం అందిస్తున్న మిషన్ భగీరథ నీళ్ల ప్రతీ ఇంటికి చేరేలా చూడాలి. కొన్ని గ్రామాల్లో నేటికి భగీరథ నీటిని తాగకుండా మిగతా అవసరాలకు బట్టలు ఉతకడానికి వాడుకుంటున్నారని చెబుతున్నారు. అధికారులు మిషన్ భగీరథ వాటర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి. జడ్పీ నుంచి ఇప్పటికే మంజూరైన పనులను పూర్తి చేయండి. పాఠశాలల మరమ్మత్తులకు, కొత్త క్లాసు రూమ్‌లకు నిధులు మంజూరు చేశాం. ఈ మధ్యే 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా మంజూరు ఇచ్చా%శీ%. అ పనులు వెంటనే పూర్తి చేయాలి. అంగన్‌వాడీ భవనాలు పూర్తి చేయాలి పనుల్లో నాణ్యత మాత్రం రాజీ పడితే ఇంజినీర్లపై చర్యలు తప్పవ్. ఇంజనీర్ల పర్యవేక్షణలోనే పనులు జరుగాలని సూచిస్తున్నాం. సాంక్షన్ లేని పనులను ఎట్టి పరిస్థితుల్లో చేయడానికి వీలులేదు. ఉపాధి హామీ పథకంలోని నిధులును సద్వినియోగం చేసుకోవాలి. ఈ పథకం కిందా చేపట్టిన స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు అక్కడక్కడ ఇంకా పూర్తికాలేవు... వాటిని కూడా పూర్తి చేయాలి. వర్షాకాలంలో నాటిన మొక్కలకు నీళ్లు పోస్తు సంరక్షించాలి. రాబోయేది వేసవికాలం కావున పంచాయతీలు విధిగా మొక్కలకు నీళ్లు పోయాలి. పారుశుధ్యంపై ఎప్పటికప్పుడు డీపీఓ పర్యవేక్షించాలి. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి. విద్యుత్ షాక్‌లతో రైతులు, అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్‌ల ద్వారా మంజూరైన రుణాలను గ్రౌండింగ్ చేయండి. పేదలకు సకాలంలో రేషన్ సరుకులు అందించాలి. కొన్ని గ్రామాల్లో రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. రెవెన్యూ వారు నిఘాపెట్టాలని కోరుతున్న. అటవీ శాఖ అధికారులు నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలి. అడవుల్లో వన్యప్రాణులకు పండ్ల చెట్లు నాటాలి. అనంతగిరి అడవుల్లో వందల రకాల పక్షులు ఉన్నాయి. వాటిని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉంది. మన జిల్లాలో కూరగాయల సాగుకు అనుకూలంగా ఉన్న గ్రామాలను గుర్తించి రైతులకు ఉద్యానవన శాఖ అధికారులు ప్రోత్సహం కల్పించాలి. మరోవైపు మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ పేదవారికి అందేల అధికారులు చూడాలి. కర్ణాటక మీదుగా నిషేధిత మత్తు పదార్థాలు జిల్లాలోకి రవాణా అవుతున్నాయి.. ఎక్సైజ్ అధికారులు బోర్డర్ల దగ్గర చెక్ పోస్టులు పక్షద్బంధీగా నిర్వహించాలి. ఇక జిల్లా అభివద్ధిలో జడ్పీ కీలక భూమిక పోషిస్తుంది. జడ్పీ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, పొలాలకు పానాదులు, నీటి సమస్య ఉన్న దగ్గర బోర్లు వేయించడం, డ్వాక్రా, అంగన్‌వాడీ భవనాలు నిర్మించడం వంటి పనులు చేశాం.. ఇంకా చేపడుతూనే ఉన్నేఉన్నాం. జిల్లా సమాగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని హితవు పలికారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## కొడిమ్యాల లో...తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిరసన





కొడిమ్యాల, డిసెంబర్ 21( ప్రజాపాలన ప్రతినిధి ):తెరాస అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు కొడిమ్యాల మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం రోజున భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర రైతాంగం పైన వివక్ష కు నిరసన గా , కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం, ప్లకార్డులు ప్రదర్శన, ర్యాలీ లు నిర్వహించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్రం తెలంగాణ రాష్ట్రంలోని రైతులు పండించిన వరి ధాన్యం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోలు చేయాలని,అలాగే ప్రతి పంటకు కనీసం మద్దతు ధర చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, వైస్ ఎంపీపీ, పర్లపల్లి ప్రసాద్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, అధ్యక్షులు అంకం రాజేశం, కొండగట్టు దేవస్థాన డైరెక్టర్ లింగా గౌడ్,అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేరెల్ల మహేష్, కొత్తూరి స్వామి,నాయకులు, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, బైరి వెంకటి,సరిపెల్లి రత్నాకర్,దీకొండ చంద్రశేఖర్, మొగిలి రాకేష్,చెల్ల లక్ష్మణ్ కోలకాని సత్యం మొర్రి అశోక్,బాసం పర్శ రాములు,గుండు రాజు అబ్రహం,పరదేశి,రాజ్ పాల్,అజయ్ రెడ్డి,అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై టీఆరెఎస్ వ్యతిరేఖ కుట్రకు పాల్పడుతోంది



కోరుట్ల,డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం పై టీఆరెఎస్ వ్యతిరేఖ కుట్రకు పాల్పడుతోందని బిజెపి కౌన్సిలర్ నరేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టీఆరెఎస్ నాయకులకి కనీస అవగాహన లేక పోవడం సోచ నీయమన్నారు. కేంద్రానికి ఇప్పటికే వాన కలం పంట ధాన్యం మిగిలు ఇవ్వాలని చెప్పినప్పటికీ ఇవ్వకుండా టీఆరెఎస్ ప్రభుత్వం మోడీ ప్రభుత్వం పై రైతులను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలను ముందటేసుకుందని ఒక భారత ప్రధాని అయిన మోడీ దిష్టి బొమ్మలను టీఆరెఎస్ దుర్మార్గులు తగలపెట్టడం చావు డప్పు కొట్టడం ప్రజాస్వామ్యానికే విరుద్ధం. అసలు నిన్న జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తెలుసు యసంగి వడ్లను కొనుగోలు చేయమని చెప్పింది ఏ ప్రభుత్వం అని. అయినా కూడా కావాలనే ఇలాంటి కుట్రలకు టీఆరెఎస్ ప్రభుత్వం నాయకులు పల్పడుతుండడం బాధాకరం. టీఆరెఎస్ పతనం ఇక మొదలైంది. ఎన్ని కుట్రలు పన్నినా రైతులకు ఉసి గొల్పిన ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు బిజెపి పోరాడుతుంది అని అన్నారు.

## ఈ నెల 23 న రైతు దినోత్సవ వేడుకలు..




పాలేరు డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి : ఇన్నోవేటివ్ ఫార్మామింగ్ ఫౌండేషన్ వారి రైతు సహాయ వేదిక ఖమ్మం ఆధ్వర్యంలో, కామదేను రైతు ఉత్పత్తి సంస్థ ఖమ్మం వారి సహకారంతో రైతు దినోత్సవ వేడుకలు మరియు రైతు సోదర, సోదరీమణుల ఆత్మీయ కలయిక 23/12/2021 గురువారం ఉదయం 10 గంటల నుండి శ్రీ వెంకటేశ్వర గోశాల ఫంక్షన్ హాల్, ఖానాపురం, ఖమ్మం నందు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సమావేశంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ యాంత్రీకరణ, మరియు సేంద్రియ వ్యవసాయం, తక్కువ పెట్టుబడి తో వ్యవసాయం చేయడం ఎలా అనే అంశాల పైన విషయ నిపుణులు రైతు సోదరులకు అవగాహన కలిగిస్తారు.వ్యవసాయ ఉత్పత్తులకు విలువను జోడించడం ఎలా (వేల్యూ ఎడిషన్) గురించి దాని వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు తదితర అంశాలను విషయ నిపుణులు రైతు సోదరులకు అవగాహన కలిగిస్తారు.ఈ రైతు దినోత్సవ సమావేశంలో పేరెన్నికగన్న శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ రంగంలో విశేష అనుభవం కలిగిన రైతు సోదరులు వారి యొక్క అమూల్యమైన సలహాలను సూచనలు తెలియజేస్తారు. కావున రాష్ట్ర రైతాంగం ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొన వలసిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.



## కాంట్రాక్ట్ కార్మికుల దీక్ష విరమణ

బెల్లంపల్లి: డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పనిచేసిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం నాడు ముగిసింది.ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సభ్యుడు చిప్ప నరసయ్య దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా గెలిచిన టీబీజీకేఎస్ నాయకులు ద్వంద వైఖరి అవలంబిస్తూ కాంట్రాక్ట్ కార్మికుల కడుపు కొట్టారని, సమస్యల సాధన కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష వల్ల స్థానిక జిఎం సంజీవరెడ్డి ఇచ్చిన హామీ మేరకు దీక్ష విరమణ చేస్తున్నామని అన్నారు.ఎర్ర జెండా సంఘం ఏఐటీయూసీ ఎప్పుడు కార్మికుల పక్షాన ఉండి పనిచేస్తుందని దాన్ని కార్మికవర్గం గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిప్ప నర్సయ్య తో పాటు బ్రాంచ్ కార్యదర్శి దాగాంమల్లేష్, పుల్లూరు మల్లయ్య, సీనియర్ నాయకులు గుండా వెంకటి, డి ఆర్ శ్రీధర్, పోతుల లింగయ్య, కాంట్రాక్ట్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలో అదనపు దుస్తులు మరొకరికి ఉపయోగం

## :ప్రముఖ వ్యాపార వేత్త శ్రీ కురువెళ్ల కృష్ణ దంపతులు



మధిర డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలోపట్టణంలో ప్రముఖ సామాజిక సేవకుడు లంకా కొండయ్య గత పది సంవత్సరాలనుండి ఆజాద్ రోడ్డులో తన ఇంటి నందు నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం ఓల్డ్ క్లాత్ బ్యాంక్ కు మానవ సేవే యే భగవంతుడు సేవ గా భావించి మధిర మెయిన్ రోడ్డు లో నివాసం ఉంటున్న ప్రముఖ వ్యాపారవేత్త ఆర్య వైశ్య కల్యాణమండపం అధ్యక్షులు శ్రీ కురువెళ్ళ కృష్ణా దంపతులు కొన్ని నూతన వస్త్రాలు కొన్ని పాతవి నిరు పేద ప్రజలు కు ఉపయోగం పడాలని తమ కు ఇష్టమైన వస్త్రాలు ను కొండయ్య కు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదుటి వ్యక్తికి ఏదో విధంగా సహాయం చేయటం ప్రతి మనిషి ధర్మం అని ఈ లాంటి సేవా కార్యక్రమం చేస్తున్న లంకా కొండయ్యకు మన వంతుగా ఎవరికి తోచిన విధంగా సంఘ సేవలో ప్రతి ఒక్క రు సహాయ పడాలి అని తెలియజేసినారు. కార్యక్రమం లో వాలంటీర్లు గోపి అంజి శ్యామ్ సాయి పాల్గొన్నారు.

## మాటూరు విద్యార్థులకు ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు గణిత ప్రతిభ పరీక్ష



మధిర డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలం మాటూరు గ్రామంలో . భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మధిర మండలంలోని మాటూర్ ఉన్నతపాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు శ్రీ మేడేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు లిగణిత ప్రతిభా పరీక్షలి నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన మధిర మండల విద్యాశాఖాధికారి శ్రీ వై ప్రభాకర్ ప్రతిభా పత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎంఇఒ మాట్లాడుతూ గణితం కఠినమైన సబ్జెక్టు అయినప్పటికీ శ్రద్ధతో విని సాధన చేసినట్లయితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. అనంతరం టాలెంట్ టెస్ట్ విజేతలకు గణిత ఉపాధ్యాయుడు మేడేపల్లి శ్రీనివాసరావు బహుమతులు అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమా చార్యులు, ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, కంచిపోగు ఆదాము, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, వేము రాములు, మహ్మద్ చాంద్ బేగం, గుంటుపల్లి రమాదేవి, వేములపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిలో క్రిస్మస్ వేడుకలు



బెల్లంపల్లి: డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకల్ని సిబ్బంది మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డి వై సి ఎం ఓ డా" శౌరి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.క్రిస్టియన్ సోదర సోదరీమణులు ప్రార్థనలు చేసి, పాటలు పాడి, ఏసుక్రీస్తు చేసిన సేవలను గుర్తు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో డి వై సి ఎం ఓ తో పాటు ఏరియా ఆస్పత్రి డాక్టర్లు, ఫిట్ కార్యదర్శి సత్యనారాయణ, చెవిటి సుదర్శన్ క్రైస్తవ సోదరీమణులు సిస్టర్స్ సుధారాణి, రసరంజని, సృజన, విజయలక్ష్మి, ప్రకాష్, శంకర్, తదితర హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఇరుగు పొరుగు

1953 నుండి జగిత్యాల మున్సిపాలిటీ కావడంతో పాటు మల్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, వేములవాడ, సిరిసిల్ల, జగిత్యాల ప్రాంతాలకు రెవెన్యూ డివిజన్ కేంద్రం. మాకు పట్టణ సంస్కృతి కాస్త అబ్బిందనే చెప్పవచ్చు. అప్పుడు కరీంనగర్ కన్నా జగిత్యాలే పెద్దది అని అంటుండే వాళ్లు. జగిత్యాల చుట్టూ పల్లెల నుండి వచ్చి వెలమలు, రెడ్లు మా ఇల్లల్లో కిరాయికుండి చదువుకునే వాళ్లు. వాళ్లకు బియ్యం, కట్టెలు, పప్పులతో సహా ఇంటినుండి వచ్చేవి. వందలాది మంది విద్యార్థులు జగిత్యాలలో కిరాయికుండి చదువుకునేవాళ్లు. తల్లిదండ్రులు పల్లెల్లో వ్యవసాయం చూసుకునే వాళ్లు. అంగడికి, మార్కెట్‌కు అవసరం పడ్డప్పుడు వాళ్లు జగిత్యాల వచ్చే వాళ్లు. సెలవులు వస్తే విద్యార్థులు ఇంటికి వెళ్లి వచ్చే వాళ్లు. సాధారణంగా నడిచి వెళ్లే వాళ్లు.

అప్పటికి బస్సులు పల్లెలకు పడలేదు. కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పెల్లి, ఆర్మూరు, నిజామాబాద్ రూట్లో ఆర్టీసి బస్సులు నడిచేవి. కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల బస్సులు నడిచేవి. జగిత్యాల-వేములవాడ బస్సులు, జగిత్యాల-ధర్మపురి బస్సులు, జగిత్యాల-గొల్లపల్లి బస్సులు అప్పటికి ప్రారంభించలేదు. ఎడ్లబండ్లే నడిచేవి. పాత కుక్కి బస్సులను తెచ్చి బాగు చేయించి పల్లెల వెంట నడపడానికి కొన్ని ప్రైవేటు బస్సు సర్వీసులు అప్పుడే ప్రారంభించారు.

అలా మా ఇంటి సంది మెయిన్ రోడ్డు ఎదురుగా వున్న ప్రహరీ గోడల్లో హనుమాన్ బస్సు సర్వీస్ పేరిట కొన్ని బస్సులు, వాటి షెడ్డులు వుండేవి. కొండగట్టు ఆంజనేయుని పేరిట ఆ బస్సులకు పేరు పెట్టబడింది. కొత్త బస్సు ప్రారంభించినప్పుడు కొండగట్టుకు మమ్మల్నందర్నీ ఉచితంగా ఎక్కించుకొని తీసుకుని వెళ్లే వారు. కొత్తగా పాలిష్ వేసిన బస్సు రంగులు కమ్మటి వాసన వేసేవి.

జానకి రామయ్య, నరహరి అన్నదమ్ములు వరంగల్ నుండి జగిత్యాలకు వచ్చి బస్సులు నడిపించడం ప్రారంభించారని, వాళ్లు కూడా పద్మశాలీలని తెలిసింది. శ్రీరాములపల్లె (ఇబ్రహింనగర్) కు చెందిన రాజనర్సింగరావు, మాణిక్యరావు, చెరొక ప్రైవేటు బస్సు నడిపించారు. కాలక్రమంలో పద్మశాలీల బస్సులు ఆగిపోయాయి. శ్రీరాములపల్లె రాజనర్సింగరావు బస్సులు పెరిగిపోయాయి. పర్మిట్లు ఇవ్వడంలో రాజకీయాల ప్రమేయం వల్ల వెలమ రాజకీయాల వల్ల వాళ్లు ఎదిగారు. పద్మశాలీలు మునిగారు. ఆయన పరపతి ఎంతగా పెరిగిందంటే జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచిన వెలిచాల జగపతిరావు, జగిత్యాలలో పడే ఆర్టీసి బస్సు డిపోను పడకుండా అడ్డుకున్నాడు. అది కోరుట్లకు తరలిపోయింది. దాంతో జగపతిరావు ప్రత్యక్ష రాజకీయాల జీవితం పరిసమాప్త మయ్యింది. మార్క్‌ఫెడ్‌లో ఆయన 200 మందికి ఉద్యోగాలు ఇప్పించాడు. వాళ్ల మద్దతుతో తర్వాత ఒకసారి ఎమ్మెల్సీ అయ్యాడు.

జగిత్యాలలో కోమట్లు, పద్మశాలీలే వ్యాపారాలు చేసేవారు. మాజీ మంత్రి ఎల్ రమణ తండ్రి ఎల్.జి.రామ్ (ఎలుగందుల గంగారాం) ఎల్‌ఐసి ఏజెంట్‌గా పని చేసేవాడు. ఆయన నేషనల్ ఎకో రేడియో డీలర్‌గా, సైకిల్ డీలర్‌గా షాపు పెట్టాడు. 1962లోనే మనం కూడా రచనలు అచ్చువేయాలని ఎమ్.వి.నరసింహారెడ్డి రాసిన 'ప్రేమ జీవుల ఆదర్శ త్యాగాలు' నవలను అచ్చువేశాడు. జగిత్యాలలోని మొట్టమొదటి సైకిల్ మోటార్ కొన్నది ఆయనే. మొట్టమొదటి అంబాసిడర్ కారును కొన్నది ఆయనే.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఎస్సీ కార్పొరేషన్ చెక్కు అందజేత



ఎర్రుపాలెం డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని పెద్ద గోపవరం గ్రామానికి చెందిన ఇనపనూరి భాస్కర్ కి 2017 ,,, 2018 సంవత్సరానికి గాను మంజూరు అయిన ఎస్సీ కార్పొరేషన్ లోన్ రెండు లక్షల రూపాయల చెక్కును సోమవారం నాడు మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీ చావా రామకృష్ణ మరియు ఎర్రుపాలెం మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పంభీ సాంబశివరావు, ఎంపీపీ శ్రీమతి దేవరకొండ శిరీష, వైస్ ఎంపీపీ సూరనేని రామకోటయ్య, చేతుల మీదగా చెక్కును అందజేసినారు. ఈ కార్యక్రమంలో సఖునవీడు సర్పంచ్ ఎర్రమల భాస్కర్ రెడ్డి, పల్లెకంటి సుధీర్, బొక్క నాగేశ్వరావు, దేవరకొండ చిరంజీవి, మంద శ్యామ్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉదయాస్తమాన పూజలలో పాల్గొన్న శ్రీ కృష్ణ ప్రసాద్ అనిత దంపతులు



మధిర డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి మధిర లడక బజారు లో వేసి ఉన్న స్వామి అయ్యప్ప దేవాలయంలో లో దాతల సహకారం శ్రీ కృష్ణ ప్రసాద్ దంపతులచే ఈరోజు ఉదయ స్త మన పూజ కార్యక్రమాన్ని కేరళ సాంప్రదాయ ప్రకారం నంబూద్రి శబరి దినేష్ చే ఉదయం ఐదున్నర గంటలకు గణపతి హోమం తో మొదలై ఏడు గంటలకు సి వేలి 9 గంటలకు 18 రకాల అభిషేకాలు సాయంత్రం 8 గంటలకు సి వేలి 8 45 నిమిషాలకు శ్రీ స్వామివారి హరిహరాసనం తో పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామి అయ్యప్ప దేవాలయంలో మాలధారులు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పూజలు భాగంగా స్వామి అయ్యప్ప దీక్ష చేసేవారు అన్నదానం వితరణ చేయడం వల్ల స్వామి కృపకు పాత్రులు అవుతావని వారు తెలిపారు అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానం చేయడం వల్ల స్వామి అయ్యప్ప దీవెనలు ఉంటాయని వారు తెలిపారు పూజా కార్యక్రమంలో శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ట్రస్ట్ సభ్యులు మాలధారులు గురు స్వాములు ఆలయ అర్చకులు మహిళలు భక్తులు పాల్గొన్నారు జగన్మోహన్ రావు బత్తులశ్రీనివాస్ వంకాయలపాటి నాగేశ్వరరావు చలవాది ధర్మారావు రంగా శ్రీనివాస్ అర్చకులు కుమార్ మధు సుబ్బారావు నాగభూషణం అయ్యప్పలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు తెలిపారు.

## మధిర వాసి చదలవాడ చలపతిరావు మృతి పలువురు ప్రముఖులు శ్రద్ధాంజలి



మధిర డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి : మధిర పట్టణంలో అందరికీ సుపరిచితుడు, నాటకరంగ కళాకారుడు, మెజీషియన్ మరియు శివాజీ కేఫ్ హొటల్ చదలవాడ కృష్ణమూర్తి సోదరుడు శ్రీ చదలవాడ చలపతి రావు ఆకస్మిక మరణానికి చింతిస్తున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ కళాకారులు ఆర్య వైశ్యులు పికృష్ణ ప్రసాద్ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు, గడం సుబ్బారావురంగా అప్పారావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావుచారుగుండ్ల నరసింహమూర్తి, పుల్ల ఖండం చంద్రశేఖర్, వెచ్చా వెంకట రంగారావు, మాధవరపు నాగేశ్వరరావు, కపిలవాయి జగన్ మోహన్ రావు, పల్లపోతు ప్రసాదరావు, వనమా కిరణ్, కుంచం కృష్ణారావు, ఇరుకుళ్ళ సురేష్, మిరియాల కాశీ విశ్వేశ్వర రావు, యర్రా లక్ష్మణ్ రావు, దాచేపల్లి ముత్యాలు, దాచేపల్లి రాము, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, మహంకాళి రామకృష్ణ తిలక్, మధిర ప్రముఖుల్లో శ్యామా రావుశాంతయ్య సుబ్బరాజు బుచ్చి రావు బాబుల గాబ్రియల్ గడ్డం శ్రీనివాస్ లంక కొండయ్య పలువురు కళాకారులు పలువురు రాజకీయ నాయకులుఅభిమానులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## 1997-1998 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులు హై స్కూల్ కు స్టడీ చేర్స్ అందజేత



ఇబ్రహీంపట్నం డిసెంబర్21( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని వర్ష కొండ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతుల (స్టడీ అవర్స్)సందర్భంగా ఉపయోగించే స్టడీ సుమారు 30 వేల విలువగల చైర్స్, రైటింగ్ ప్యాడ్స్(30), 1997-98 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆర్డిఓ మెట్ పల్లి టీ వినోద్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాసరెడ్డి సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం ఎంపీటీసీ పొనకంటి వెంకట్,ఉప సర్పంచ్ లక్ష్మణ్, విద్యా కమిటీ అధ్యక్షులు బాలరాజు, డిప్యూటీ తహశీల్దార్ పద్మ, ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల నిరసన ప్రదర్శన

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో గ్రామాలలో సోమవారం రోడ్డు రైతుల నిరసన ప్రదర్శన జరిగింది బిజెపి అధినేత రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను తయారుచేసి ఊరేగింపుగా తీసుకెళ్లి చావు డబ్బులతో ఊరేగించారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు బీమా ఇస్తూ రైతుల అభివృద్ధి చేస్తుందని కేంద్ర ప్రభుత్వం ధాన్యాలను తీసుకోవాలో దీన్ని తీసుకోవడం లేదని తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు దిష్టిబొమ్మలను తీసి ఆయా మండల కేంద్రంలో కాల్ గ్రామంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పురుషోత్తం ప్రసంగిస్తూ రాష్ట్రం రైతుల ప్రయోజనాల కోసం రైతుబంధు ఇస్తూ ఆదుకుంటుందని అయితే కేంద్ర ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంది అని జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు ఇక్కడ జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు శిఖరాలకు మాజీ సభ్యులు సూత్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు బషీరాబాద్ మండల కేంద్రంలో కూడా నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో బషీరాబాద్ సహకార సంఘం అధ్యక్షులు వెంకట్రాంరెడ్డిచేస్తూ కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులు పండించిన పంటలను ఎదురు ప్రభుత్వం తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాము నాయక్ రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ పాలనతోనే ప్రజా శ్రేయస్సు

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజాపాలన : ప్రజాభిప్రాయ పారనతోనే ప్రజా శ్రేయస్సు మనుగడ కొనసాగుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లి"మీతో నేను"లి కార్యక్రమాన్ని ధారూర్ మండల పరిధిలోని గడ్డమీది గంగారం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పట్నం అమర్ నాథ్ తో కలిసి గల్లీ గల్లీ తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని ప్రజల అభిప్రాయంతో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం, ప్రజాశ్రేయస్సు కోసం, కృషి చేసే విధంగా విధి విధానాలతో గ్రామాల అభివృద్ధికై తెలంగాణ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. ముఖ్యమంత్రి లికెసిఆర్‌లి నాయకత్వంలో వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికోసం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. గ్రామంలో ప్రధానంగా విద్యుత్ సమస్య ఉన్నందున అధికారులతో మాట్లాడి, విద్యుత్ సమస్యలు త్వరలో పరిష్కారం కావాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా కోవిడ్ వాక్సినేషన్ టీకా తప్పకుండా రెండు డోసులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోస్నం సుజాత, పిఏసిఎస్ సత్యనారాయణ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు రుద్రారం వెంకటయ్య ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కోస్నం వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసి మాజీ అధ్యక్షుడు రాములు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ రాజుగుప్తా, ఏఎంసి వైస్ చైర్మన్ అంజయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వీరేశం, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ వైఫల్యం

**బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవికుమార్**



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజాపాలన : ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఫెయిల్ కావడం పట్ల ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కారణంగా పాఠాలు ఆన్లైన్ లో బోధించడంతో పాఠాలు సరిగ్గా అర్థం కాకపోవడంతో ఎక్కువ విద్యార్థులు ఫెయిల్ అయ్యారని పేర్కొన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులను ప్రమోట్ చేస్తామని ప్రకటించి, సెకండ్ ఇయర్ క్లాస్ లు నడుస్తుంటే ఆకస్మాత్తుగా ఫస్ట్ ఇయర్ పరీక్షలో పెట్టడం వల్లనే ఉత్తీర్ణతలో తారుమారు అయ్యాయన్నారు. విషయ నిపుణులతో మూల్యాంకనం చేయించకపోవడం ఇంటర్మీడియట్ ఘోరతప్పిదమని విమర్శించారు. తక్షణమే విద్యార్థులను ప్రమోట్ చేసి, చనిపోయిన విద్యార్థులకు రూ 30 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా ఇంటర్ విద్యార్థులు ఆత్మ హత్యలకు పాలుపడడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు.

## వృద్ధురాలి అంత్యక్రియలకు ఎస్ కేఆర్ ట్రస్ట్ ఆర్థికసాయం

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 21 డిసెంబర్ ప్రజాపాలన : మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో పిచ్చకుంట్ల సాయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. అట్టి విషయం తెలుసుకున్న లిఎస్ కె ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డిలి పంపిన నగదును స్థానిక లిసర్పంచ్ సనగారి సురేందర్ రెడ్డిలి గ్రామంలోని మృతురాలు సాయమ్మ ఇంటికి వెళ్లి జరిగిన సంఘటనను తెలుసుకుని కుటంబ సభ్యులను పరామర్శించారు. సాయమ్మ అంత్యక్రియలకు ఎస్ కెఆర్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సనగారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ లిఎస్ కే ఆర్ ట్రస్ట్‌లి పేద కుటుంబాలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గౌరయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## తిమ్మిని బమ్మిని చేసి రైతులను మోసం చేయడం టిఆర్ఎస్ మానుకోవాలి: బీజేపీ యువ నాయకులు బీపీ నాయక్

**కారుకూతల యవ్వారం మాని యాసంగి ప్రతి గింజను రాష్ట్రం సేకరించాలి**



బోనకల్, డిసెంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి:: క్రాప్ కాలనీస్ అనే పేరిట పెద్దపెద్ద మాటలు చెప్పి అభూత కల్పన సృష్టించి రైతులను దారుణంగా మోసం చేస్తున్న కేసీఆర్ ఇకనైనా నీ వక్రబుద్ధి మానుకోవాలి. పలు దశల్లో కేంద్రం సహాయం చేస్తున్న, మరెన్నో అవకాశాలు కల్పిస్తున్న కూడా ఒప్పందం ప్రకారం ధాన్యం ఇవ్వకపోగా ప్రస్తుత విషయాన్ని భవిష్యత్తు విషయాన్ని రెండు కలిపి అటు ప్రజలను, ఇటు రైతులను పచ్చి అబద్ధాలు చెబుతూ మోసం చేస్తున్నారని, లేనిపోని నిందలు కేంద్రంపై వేస్తూ వాస్తవాలను పక్కన పెడుతూ కారుకూతలు కూస్తున్న టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకపోతే తెరాస ను ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని బీజేపీ యువ నాయకులు ఎన్నారై బీపీ నాయక్ హెచ్చరించారు.

## 2 లక్షల సీఎం సహాయనిధీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి ): పట్టణ 7వ వార్డు కి చెందిన సిహెచ్. లావణ్య, సిహెచ్. సుజాత లకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల మొత్తంగా ఒకే కుటుంబానికి 2 లక్షల విలువగల సీఎం సహాయానిధి చెక్కులు మంజూరు కాగా మంగళవారం వారి ఇంటివద్ద కుటుంబ సభ్యులు వెంకటేశం కు అందజేసినారు.ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ 2 లక్షల చెక్కులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కు వెంకటేశం, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి, వైశ్య సంఘ అధ్యక్షులు మంచాల కృష్ణ,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, రాష్ట్ర వడ్డెర సంఘ అధ్యక్షులు, టిఆర్ఎస్ నాయకలు వల్లెపు మొగిలి,జిల్లా వడ్డెర సంఘ అధ్యక్షులు ఓర్సు ఎల్లయ్య పాల్గొన్నారు.

## డీసీసీబీ సేవలను వైన్ షాప్ యజమానులు సద్వినియోగం చేసుకోవాలి: మధిర బ్రాంచ్ మేనేజర్ అత్తులూరి మధులిక



మధిర డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలోవైన్ షాపుల యజమానులు అందించే బ్యాంకు గ్యారంటీలు డిసిసిబి బ్యాంకుల ద్వారా అతి తక్కువ కమిషన్తో బ్యాంకు గ్యారెంటీలు పొందవచ్చని డిసిసీబి మధిర బ్రాంచ్ మేనేజర్ అత్తులూరి మధులిక తెలిపారు. ఈ అవకాశాన్ని వైన్ షాపులు అధినేతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర బ్యాంకుల్లో 75 వేల రూపాయల కమిషన్ కుంటున్నారని, డిసిసిబి బ్యాంకు లో 50 వేల రూపాయలు మాత్రమే కమిషన్ తీసుకొని బ్యాంకు గ్యారంటీలు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# సంక్రాంతి రేస్ నుంచి భీమ్లా అవుట్




పవర్స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు మంగళవారం మేకర్స్ బ్యాడ న్యూస్ చెప్పారు. సంక్రాంతి రేసు నుంచి ఈ సినిమా తప్పుకుందని స్పష్టం చేశారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రానా దగ్గుబాటి తొలిసారి కలిసి నటిస్తున్న చిత్రం భీమ్లా నాయక్. మలయాళంలో పృథ్వీరాజ్ కుమార్ సిద్ధిక్ కలిసి నటించిన యాక్షన్ డ్రామా అయ్యప్పనుమ్ కోషియుమ్. అక్కడ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ఈమూవీని తెలుగులో భీమ్లా నాయక్ పేరుతో రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని సంక్రాంతికి జనవరి 12న రిలీజ్ చేస్తున్నాం. ఎట్టిపరిస్థితుల్లోనూ వెనకడుగువేసేది లేదంటూ గత కొన్ని రోజులుగా చెబుతూ వచ్చిన మేకర్స్ ఎట్టకేలకు భీమ్లా నాయక్‌ని సంక్రాంతి రేస్ నుంచి తప్పించారు. ఈ విషయాన్ని మేం ముందే చెప్పేశాం. డేట్ కూడా ఫిబ్రవరి 25కు మారుతుందన్నది కూడా క్లారిటీ గా చెప్పాం. అంతే కాకుండా భీమ్లా రిలీజ్ వాయిదా కోసం ప్రొడ్యూసర్స్ ప్రత్యేకంగా మంగళవారం మీడియా ముందుకు రానున్నారన్నది కూడా చెప్పాం. ఈ రోజు అదే జరిగింది. మేము చెప్పినట్టుగానే మంగళవారం ఉదయం దిల్ రాజు ఆఫీస్ లో ప్రొడ్యూసర్స్ గిల్డ్ సభ్యులు కె.ఎల్. దామోదర ప్రసాద్ స్రవంతి రవికిషోర్ డీవీవీ దానయ్య యువీ క్రియేషన్స్ వంశీ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ వై. రాజీవ్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమై భీమ్లా నాయక్ రిలీజ్ ని వాయిదా వేస్తున్నట్టుగా ప్రకటించారు. తమ విజ్ఞప్తికి పవన్ కల్యాణ్ నిర్మాత సానుకూలంగా స్పందించారని పెద్ద సినిమాలు బరిలో వున్నప్పుడు ఇలాంటి ఇబ్బందులు వస్తుంటాయని ఈ సందర్భంగా దిల్ రాజు మీడియాకు వివరించారు. అంతే కాకుండా సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న భీమ్లా నాయక్ ఫిబ్రవరి 25న ప్రేక్షకుల ముందుకొస్తుందని ఈ సందర్భంగా దిల్ రాజు ప్రకటించడంతో పవన్ అభిమానులు ఉసూరు మంటూ నిట్టూస్తున్నారు. దీనిపై అభిమానుల నుంచి ఇంత వరకు ఎలాంటి స్పందన రాలేదు. సోషల్ మీడియా వేదికగా పవన్ ఫ్యాన్స్ భీమ్లా నాయక్ రిలీజ్ వాయిదాపై ఏ స్థాయిలో స్పందిస్తారో.. ఎంత రచ్చ చేస్తారో వేచి చూడాల్సిందే.

## మెగా మేనల్లుడితో సీటీమార్ దర్శకుడి మైత్రీ..!



ఇటీవల 'రిపబ్లిక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్.. ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయారు. ప్రస్తుతం తేజ్ చేతిలో 'భమ్ బోలేనాథ్' ఫేమ్ కార్తీక్ వర్మ దండు తెరకెక్కించనున్న మిస్టికల్ థ్రిల్లర్ ఉంది. అగ్ర దర్శకుడు సుకుమార్ ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా.. స్టోరీ - స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. దీని తర్వాత సంపత్ నంది దర్శకత్వంలో సుప్రీం హీరో ఓ మూవీ కమిట్ అయ్యారని వార్తలు వస్తున్నాయి. 'సీటీమార్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న డైరెక్టర్ సంపత్ నంది.. ఇప్పటికే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో 'రచ్చ' మూవీ తెరకెక్కించారు. ఈ క్రమంలో మెగా హీరో సాయి తేజ్ తో సినిమా చేయడానికి రెడీ అయ్యారని తెలుస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోలందరితో ప్రాజెక్ట్స్ సెట్ చేస్తున్న అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్.. ఇప్పుడు సాయి తేజ్ చిత్రాన్ని నిర్మించనుందని టాక్ నడుస్తోంది. గతంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో సాయి ధరమ్ తేజ్ 'చిత్రలహరి' అనే మంచి ఎంటర్టైనర్ కోసం కలిసి పని చేసారు. తేజ్ సోదరుడు పంజా వైష్ణవ్ తేజ్ 'ఉప్పెన' చిత్రంతో మైత్రీ సంస్థ ద్వారానే హీరోగా లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు సాయి తేజ్ తో మరోసారి మైత్రీ నిర్మాతలు చేతులు కలుపబోతున్నారని తెలుస్తోంది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయి తేజ్.. పూర్తిగా కోలుకుంటున్నాడు. వచ్చే ఏడాది తిరిగి సెట్స్ లో అడుగు పెట్టనున్నారు. కార్తీక్ దండు సినిమా షూటింగ్ పూర్తి చేసిన తర్వాత.. సంపత్ నంది ప్రాజెక్ట్ ని ప్రారంభించే అవకాశం ఉంది. సాయి తేజ్ కొత్త ప్రాజెక్ట్ గురించి మైత్రీ మూవీ మేకర్స్ త్వరలోనే అధికారిక ప్రకటన చేయబోతున్నారని సమాచారం.

# సాయిపల్లవిలో ఆ కోణం ఎంతో స్వీటెస్ట్




నేచురల్ స్టార్ నాని నటించిన శ్యామ్ సింగరాయ్ డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది. రిలీజ్ కి ముందు చిత్రబృందం ప్రచారంలో స్పీడ్ పెంచిన సంగతి తెలిసిందే. నాని-సాయి పల్లవి- కృతి శెట్టి - మడోన్నా సెబాస్టియన్ ప్రచారంలో బిజీగా ఉన్నారు. సాయి పల్లవి తనలోని స్వీటెస్ట్ యాంగిల్ ని ప్రెజెంట్ చేసిన తీరు విస్మయపరిచింది. చివరి ఇంటర్వ్యూకి నాని పక్కన కూర్చున్న సాయి పల్లవి తన సీట్ నుంచి లేచి మడోన్నా సెబాస్టియన్ కి ఇచ్చింది. అప్పటి వరకు నానికి ఇరువైపులా సాయి పల్లవి- కృతిశెట్టి కూర్చున్నారు. ఛానెల్ టీమ్ నాని పక్కన సాయి పల్లవి ఉండాలని కోరుకుంది. అయితే తన స్నేహితురాలు సెబాస్టియన్ కి చివరి ఇంటర్వ్యూ బావుండాలని తాను కోరుకుంది. నిజానికి సాయిపల్లవి అంతటి త్యాగం చేయాల్సిన అవసరం లేదు. కానీ తన సాటి వారి గురించి ఆలోచించే మానవత్వమే మనిషిని గొప్పగా నిలబెడుతుంది. ఒకరికి చేసే సాయం అది ఏదో ఒక రూపంలో తిరిగి తననే చేరుతుందని అంటారు. సాయిపల్లవి ఎంతో డౌన్ టు ఎర్త్ ఉండడమే గాక ఇలాంటి సాయాలెన్నో చేశారని కొలీగ్స్ చెబుతారు. శ్యామ్ సింగరాయ్ టీమ్ దక్షిణాదిలోని నాలుగు భాషలను విడుదల చేస్తోంది. మలయాళ వెర్షన్ ప్రమోషన్స్ కోసం టీమ్ కొచ్చిన్ వెళుతోంది. శ్యామ్ సింగరాయ్ ని అన్ని దక్షిణాది భాషల్లో విడుదల చేస్తూ నాని ప్రచారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. తన కెరీర్ బెస్ట్ సినిమా అవుతుందని అతడు నమ్మకంగా చెబుతున్నారు

# ఎక్కడ పడితే అక్కడ రష్మిక ఆ స్టెప్స్



పుష్ప సినిమా విడుదల అయ్యి మిశ్రమ స్పందనతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను నమోదు చేస్తున్నాయి. అంతా కూడా సినిమాలో అల్లు అర్జున్ యాక్షన్ మరియు నటన.. సమంత ఐటెం సాంగ్ మరియు రష్మిక మందన్నా యొక్క గ్లామర్ గురించి మాట్లాడుకుంటున్నారు. సినిమా ప్రమోషన్స్ విడుదలకు ముందు.. విడుదల తర్వాత కూడా జోరుగా సాగుతూనే ఉన్నాయి. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా అల్లు అర్జున్ ను చాలా కొత్తగా చూపించిందని అభిమానులు అంటున్నారు. ఇదే సమయంలో సమంత అభిమానులు కూడా ఐటెం సాంగ్ లో చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి మాస్ మసాలా పుష్ప రెగ్యులర్ గా సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. రష్మిక మందన్న ఈ సినిమాలో సామి సామి నా బంగారు సామి అంటే వేసిన డాన్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా విడుదలకు ముందు నుండే ఈ పాటలోని ఒక స్టెప్పు బాగా పాపులర్ అయ్యింది. బెండ్ అయ్యి బ్యాక్ ను షేక్ చేస్తూ చేతులు ఆడించే ఆ స్టెప్ ను రష్మిక పలు సందర్భాల్లో వేసింది. ఇటీవల బిగ్ బాస్ షో లో కూడా ఆమె ఆ స్టెప్ వేయడం జరిగింది. ఆ తర్వాత పలు ఇంటర్వ్యూల్లో.. అంతకు ముందు పలు షో ల్లో కూడా రష్మిక మంద న్నా ఆ స్టెప్పును చేసి చూపించింది. చాలా చోట్ల రష్మిక ఆ పాటకు స్టెప్పు వేయడంతో నెట్టింట మీమ్స్ పడుతున్నాయి. రష్మిక పుష్ప ప్రమోషన్ అనగానే వెంటనే ఆ స్టెప్ వేసేందుకు సిద్దం అయి పోతుంది అంటూ మీమ్స్ కుప్పలు తెప్పలుగా పడ్డాయి. సామి సామి పాట వినడానికి మరియు చూడ్డానికి కూడా చాలా బాగుందనే అభిప్రాయం అందరిలో ఉంది. అయితే ఆ పాట స్టెప్ ను ఇలా ఎక్కడ పడితే అక్కడ వేయడం అవసరమా అన్నట్లుగా కొందరు బన్నీ అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు రష్మికను ఉద్దేశించి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అల్లు అర్జున్ ఈ సినిమాలో ఎంత మాస్ గా కనిపించాడో అంతే మాస్ గా రష్మిక కనిపించింది. అయితే ఆమె అలా కూడా గ్లామర్ షో చేసింది. ఆమె అందాల ప్రదర్శణ పాటల సమయంలో తగ్గలేదు అనడంలో సందేహం లేదు. మొత్తానికి ఈ అమ్మడు పుష్ప తో మరింత మంది అభిమానులను దక్కించుకుంది. పాన్ ఇండియా లెవల్ లో విడుదల అయిన ఈ సినిమా రష్మికకు ఉన్న గుర్తింపును పెంచింది అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా రష్మిక ప్రస్తుతం తెలుగు.. తమిళం.. కన్నడం మరియు హిందీ సినిమాల్లో నటిస్తూ చాలా బిజీగా ఉంది.

# శంకర్ కంటే ఆయన డాటర్ స్పీడ్ గా ఉందే!



గతంలో హీరోల ఫ్యామిలీ నుంచి హీరోలే వచ్చేవారు ..అలాగే హీరోయిన్స్ ఫ్యామిలీ నుంచి హీరోయిన్స్ మాత్రమే వచ్చేవారు. కానీ ఇటీవల కాలంలో ట్రెండ్ పూర్తిగా మారిపోయింది. హీరోలు కూడా తమ కుమార్తెలు హీరోయిన్స్ గా పేరు తెచ్చుకోవడానికి అంగీకరిస్తున్నారు. ఇక ఇదే సమయంలో దర్శకులు కూడా తమ పుత్రికా రత్నాలను హీరోయిన్స్ గా చూడటానికి ఎంతమాత్రం సంకోచించడం లేదు. వాళ్ల డాటర్స్ మంచి చదువులు చదివినప్పటికీ చిన్నప్పటి నుంచి సినిమా వాతావరణంలో పెరగడం వలన సినిమాలు చేయడానికి ఎక్కువ ఉత్సాహాన్ని చూపుతున్నారు. ప్రియదర్శన్ ఎంత గొప్ప దర్శకుడు అనేది అందరికీ తెలిసిందే. ఎంతటి భారీ సినిమాలనైనా అలవోకగా తీసేయడం ఆయన ప్రత్యేకత. తన సినిమాలకి సంబంధించిన విషయాలను గురించి తప్ప ఆయన మరో విషయాన్ని గురించిన ఆలోచన చేస్తున్నట్టుగా ఎక్కడా కనిపించరు. అలాంటి ప్రియదర్శన్ కూడా సినిమాల్లో నటించడానికి తన కూతురు కల్యాణికి ఎంతో స్వేచ్ఛను ఇచ్చారు. దాంతో ఆమె నటిగా తనని తాను నిరూపించుకునే దిశగా ప్రయత్నాలు చేస్తూ వెళుతోంది. ఇప్పుడిప్పుడే పెద్ద పెద్ద ప్రాజెక్టులలో అవకాశాలను అందుకుంటూ ముందుకు వెళుతోంది. ఆ జాబితాలోనే శంకర్ కూతురు అదితి కూడా చేరిపోయింది. సౌత్ సినిమా భారీతనాన్ని ప్రపంచపటానికి పరిచయం చేసిన దర్శకుడు శంకర్. బలమైన కథాకథనాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఉత్తరాది సినిమాలకంటే ముందుగా సౌత్ సినిమాను నడిపించినవారాయన. అలాంటి శంకర్ కూడా తన కూతురు అదితి సినిమాల్లోకి రావడానికి అభ్యంతర పెట్టలేదు. అయితే ముందుగా చదువు పూర్తి చేసిన తరువాతనే ఆయన తన కూతురు సినిమాల్లోకి రావడానికి అనుమతించారు. ఇటీవలే ఆమె ఎంబీబీఎస్ డాక్టర్ గా పట్టా అందుకుంది. అందుకు సంబంధించిన ఫొటోలను కూడా ఆమె తన ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. హీరోయిన్ గా ఆమె కార్తి సినిమా 'విరుమాన్'తో పరిచయమవుతోంది. ఈ సినిమాను సూర్య నిర్మిస్తూ ఉండగా ముత్తయ్య దర్శకత్వం వహిస్తున్నాడు. యువన్ శంకర్ రాజా సంగీతాన్ని సమకూర్చుతున్న ఈ సినిమా చకచకా షూటింగ్ జరుపుకుంటూ ఉండగానే ఆమె మరో సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## కాన్ స్టార్ ని ఓ రేంజ్ లో ఎలివేట్ చేసిన 'అర్జున్ రెడ్డి' డైరెక్టర్.!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన భారీ బడ్జెట్ చిత్రం "పుష్ప ది రైజ్". భారీ అంచనాలు నడుమ గత డిసెంబర్ 17న పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ అయ్యిన ఈ సినిమా అన్ని భాషల్లో కూడా సాలిడ్ వసూళ్ళతో దూసుకెళ్తుంది. అయితే సినిమా పరంగా కాకుండా ఈ సినిమాలో ఐకాన్ స్టార్ నటనకి మాత్రం ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యిపోయారు. పుష్ప రాజ్ గా తాను చేసిన లెవెల్లో అనిపించింది. మరి ఆ నటనపై ఇప్పుడు సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ఓ రేంజ్ లో తన ఎగ్జైట్మెంట్ తో బన్నీ ని ఎలివేట్ చేశారు. ఈ సినిమాలో అల్లు అర్జున్ పెర్ఫామెన్స్ ఒక హైపర్ సోనిక్ మిస్సైల్ కన్నా తక్కువ కాదని ప్రతి ఒకరు పుష్ప సినిమా చూడండి అల్లు అర్జున్ పెర్ఫామెన్స్ నించుని మరీ అభినందిస్తారు అది కూడా అల్లు అర్జున్ కి చాలదు అని మూవీ హిస్టరీ లోనే తనది ఒక బెస్ట్ పెర్ఫామెన్స్ అని సందీప్ వంగ తెలిపాడు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989